తీన్మార్
తెలుగు దినపత్రిక

# కార్పొరేట్ల గుప్పెట్లోకి సహకార డెయిరీలు

మోడీ నేతృత్వంలోని కేంద్ర బిజెపి ప్రభుత్వం వాగ్దానం చేసిన సహకార సమాఖ్య వాదం బలవంతపు సమాఖ్య వాదంగా మారిపోయింది. 2019 నుంచి జరిగిన సంఘటనలను పరిశీలిస్తే గుజరాత్‌కు చెందిన కోఆపరేటివ్ అమూల్ డెయిరీ ఇతర రాష్ట్రాలకు విస్తరించడం ద్వారా ప్రైవేటు కార్పొరేట్ పెట్టుబడి ప్రవేశిస్తున్న క్రమం బిజెపి సహకార ఫెడరలిజం అసలు రంగు బయట పెడుతుంది. కొత్తగా మోడీ సర్కారు కేంద్రంలో సృష్టించిన సహకార మంత్రిత్వశాఖకు ఇన్‌ఛార్జిగా ఉన్న హోం మంత్రి అమిత్‌షా, కర్ణాటకలోని మాండ్యాలో పర్యటిస్తూ గుజరాత్‌కు చెందిన కోఆపరేటివ్ డెయిరీ అమూల్‌లో కర్ణాటక రాష్ట్ర సహకార డెయిరీ నందినిని విలీనం చేయాలన్న ఉద్దేశాన్ని బహిరంగపరిచారు. షా ప్రకటనపై కర్ణాటకలో రైతులే కాకుండా అన్ని రాజకీయ పార్టీల నుంచీ తీవ్ర వ్యతిరేకత వచ్చింది. బిజెపి రాజకీయంగా ఒంటరిపాటుకు గురైంది. దాంతో కర్ణాటక బిజెపి ముఖ్యమంత్రి బొమ్మరు వివరణిస్తూ దేశంలోనే అతిపెద్ద సహకార పాల ఉత్పత్తిదారుల సంఘాలైన అమూల్, నందిని మధ్య సహకారం కోసం షా పిలుపునిచ్చారన్నారు. విలీనం ప్రతిపాదన లేదన్నారు. ఇదిలా ఉండగా, ఏప్రిల్ 5న అమూల్ తన ట్విటర్‌లో బెంగళూరు నగరంలో అమూల్ పాలు, పెరుగును ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించి మరోమారు అమూల్- నందిని విలీనంపై చర్చను లేవదీసింది. అమూల్‌లో నందినిని విలీనం చేయడం, లేదంటే కర్ణాటకలో నందినికి సమాంతరంగా అమూల్ నెట్‌వర్క్‌ను చొప్పించడం ద్వారా స్థానికంగా నందినిని ధ్వంసం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిశ్చయించుకుందని ఇప్పుడు కర్ణాటక ప్రజలు నమ్ముతున్నారు. ఈ నమూనాను తతిమ్మా రాష్ట్రాల్లో కూడా అమలు చేయడానికి కేంద్రం అడుగులేస్తోంది. కర్ణాటక రాష్ట్రం గుజరాత్ రాష్ట్రానికి ఆనుకొని లేదు. గుజరాత్, బెంగళూరు మధ్య పాల రైళ్లు కూడా లేవు. కర్ణాటక మార్కెట్‌లో చాలా కాలంగా ఉన్న ప్యాకేజి, ప్రాసెస్ చేసిన పాల ఉత్పత్తులు ఉండగా, బెంగళూరు మార్కెట్‌లో తాజా అమూల్ పాలు, పెరుగు అమ్మకాలపై స్థానిక సహకార డెయిరీలలో భయాలు కలుగుతున్నాయి. ఇది అమిత్‌షా నేతృత్వంలోని సహకార మంత్రిత్వ శాఖ నిజమైన ఉద్దేశాల గురించి తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఒక సహకార సంస్థను మరొక సహకార సంస్థ కబళించడం సహకార స్ఫూర్తికి విరుద్ధం. కర్ణాటకలోని బిజెపి ప్రభుత్వంకానీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంకానీ అమూల్, నందిని విషయంలో బహిరంగంగా చెప్పేవాటి కంటే దాచిపెట్టేవే ఎక్కువ. కర్ణాటక బిజెపి ప్రభుత్వం నందినికి అనుకూలమనడం కేవలం నటన మాత్రమే. కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ (కెఎంఎఫ్) బ్రాండ్ పేరు నందిని. రాష్ట్రంలోని 16 జిల్లాల్లో అత్యంత శక్తిమంతమైన యూనియన్లతో ఏర్పడ్డ ఫెడరేషన్. దాదాపు 25 లక్షల మంది రైతులు ఉపాధి పొందుతున్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ.25 వేల కోట్ల టర్నోవర్ నమోదు చేసింది. దేశంలో అమూల్ తర్వాత నందిని మాత్రమే పెద్ద టర్నోవర్ కలిగి ఉంది. ఆ ఏడాది అమూల్ టర్నోవర్ రూ.65 వేల కోట్లు. ఇటీవలి అధ్యయనాల ప్రకారం దేశంలో రూ.15 లక్షల కోట్ల పాల వ్యాపారం జరుగుతోంది. దీనిలో 10 శాతం మాత్రమే వ్యవస్థీకృత రంగంలో ఉంది. పాల రంగంలో ప్రైవేటు పెట్టుబడి ప్రవేశించేందుకు అనుకూలంగా ఉండే సరికొత్త మోడల్ రావాలని ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలు ప్రతిపాదిస్తున్నాయి. 2019లో కేంద్రంలో రెండవ తడవ అధికారంలోకొచ్చిన బిజెపి సర్కారు పాల సహకార వ్యవస్థలో స్వేచ్ఛగా కార్పొరేట్ల ప్రవేశం కోసం, సహకార డెయిరీల విచ్ఛిన్నానికి సరికొత్త నమూనా అమలుకు సిద్ధమైంది. పాలల్లో ప్రైవేట్లు గరిష్ట లాభాలు పొందేందుకు ఈ నమూనా సులభతరం చేస్తుంది. భారత రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్ ప్రకారం సహకార సంస్థలు రాష్ట్రాల జాబితాలోకొస్తాయి కాబట్టి సహకార కార్యకలాపాలు రాష్ట్ర, ప్రైవేటు రెండింటిలోనూ, మూడవ రంగ స్వయంప్రతిపత్తిగా నిర్వహించబడతాయి. అవి ప్రజల ఉమ్మడి ప్రయోజనాల కోసం పని చేస్తాయి. సంస్థలో పెట్టుబడితో నిమిత్తం లేకుండా ఒక వ్యక్తికి ఒక ఓటు ఉంటుంది. వివిధ రాష్ట్రాల్లో నడుస్తున్న పెద్ద పెద్ద కోఆపరేటివ్స్‌లోకి భారీ ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించాలంటే కేంద్ర ప్రభుత్వ పాలనా పర్యవేక్షణ అసరమని తొలుత యుపిఎ సర్కారు భావించి, రాజ్యాంగానికి 97వ సవరణ చేయగా సుప్రీంకోర్టు కొట్టేసింది. కానీ కేంద్రం ఆధ్వర్యంలో బహుళ రాష్ట్ర సహకార సంఘాల ఏర్పాటుకు అనుమతించింది. సహకార వ్యవస్థలో కార్పొరేట్ల ప్రత్యక్ష, పరోక్ష పెట్టుబడి మోడీ రెండోసారి అధికారంలోకొచ్చే వరకు వేచి ఉండాల్సి వచ్చింది. కార్పొరేట్ మధ్యవర్తిత్వ, నియంత్రిత రైతు ఉత్పత్తిదారు సంస్థల ఏర్పాటుకు మూడు నల్ల వ్యవసాయ చట్టాలతో కఠోర ప్రయత్నం జరిగింది. రైతుల చారిత్రాత్మక పోరాటం కారణంగా మూడు వ్యవసాయ చట్టాలూ రద్దయినప్పటికీ రాష్ట్ర వ్యవసాయ చట్టాలలో ఇటువంటి నిబంధనలున్నాయి. పాల సహకార సంస్థలతో సహా ఇతర సంస్థల కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా వెల్లువెత్తుతున్న రైతుల ప్రతిఘటనను అధిగమించేందుకు మోడీ ప్రభుత్వం అనేక 'వినూత్న' మార్గాలను అనుసరిస్తోంది. ఈ నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకొంటే అమూల్ ఇతర రాష్ట్రాలకు విస్తరించడం, దాని ద్వారా ప్రైవేటు కేపిటల్ ప్రవేశం అసలు కథ బోధ పడుతుంది. 2019లో బహుళ దేశ ప్రాంతీయ సమగ్ర ఆర్థిక భాగస్వామ్యం (ఆర్‌సిఇపి) చర్చల్లో ఈ ప్రక్రియను గుర్తించవచ్చు. ఆర్‌సిఇపి చర్చల్లో ముఖ్యమైన వివాదాల్లో ఒకటి న్యూజిలాండ్, ఆస్ట్రేలియా వంటి ప్రపంచ పాడి దిగ్గజాలు ప్రపంచ వ్యాప్తంగా పాల ఉత్పత్తులపై జీరో సెస్ ప్రతిపాదన. భారతీయ పెద్ద వ్యాపారులు అటువంటి వెసులుబాటు కోసం ఎదురు చూస్తుండగా, రైతులు దేశ వ్యాప్తంగా వ్యతిరేక ఆందోళనలు చేశారు. పలు కారణాల వలన చివరికి ఆర్‌సిఇపి నుంచి భారత్ ఉపసంహరణ జరిగింది. ఆర్‌సిఇపి ఎదురుదెబ్బ ఉన్నప్పటికీ, దోపిడీ చేయడం కోసం పాడి రంగంపై కార్పొరేట్లు ఆసక్తి పెంచుకున్నారు. ఫిక్కీ 2020లో 'భారతదేశంలో పాల రంగం అభివృద్ధి' పేరిటకొత్త సాంకేతిక పరిజ్ఞానం, మెరుగైన ప్రాసెసింగ్, మార్కెటింగ్, రైతులతో టై-అప్ పెరగాలని పేర్కొంది. 2021 వరకు సహకార విభాగం వ్యవసాయ మంత్రిత్వశాఖలో ఒక చిన్న విభాగం. అకస్మాత్తుగా మోడీ ప్రభుత్వం సహకార విభాగాన్ని కేబినెట్ మంత్రి బాధ్యతలతో స్వతంత్ర మంత్రిత్వశాఖ స్థాయికి పెంచింది. కేబినెట్‌లో రెండవ స్థాయిలో ఉన్న అమిత్‌షా ఆ విభాగానికి మంత్రి కావడం గమనార్హం. సహకార మంత్రిత్వశాఖ ఏర్పడిన రెండు వారాల వ్యవధిలో భారత పాల రంగంలో ప్రైవేటు పెట్టుబడులను ప్రోత్సహించడానికి ఒక ప్రైవేటు ఇన్వెస్టుమెంట్ యాక్సిలరేటర్‌ను నెలకొల్పుతున్నట్లు మోడీ ప్రభుత్వం ప్రకటించింది. ఇది పెట్టుబడిదారులతో పని చేయడానికి ఏర్పాటు చేసిన నిర్వహణ బృందమని పేర్కొంది.

# మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- ఏఐటియుసి నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న డిమాండ్**

**- ఏఐటియుసి ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా**






నారాయణపేట, సెప్టెంబరు 13(తీన్మార్ న్యూస్): నారాయణపేట జిల్లాలోని వివిధ మండలాల్లో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ లో ఉన్న మధ్యాహ్న భోజనం కార్మికుల వంట బిల్లులను వెంటనే చెల్లించాలంటూ ఏఐటియుసి ఆధ్వర్యంలో పి వెంకటేష్ అధ్యక్షతన బుధవారం నాడు నారాయణపేట జిల్ల కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటియుసి నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్నం భోజనం కార్మికులకు సకాలంలో బిల్లులను చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మధ్యాహ్నం భోజనాల బిల్లులు సక్రమంగా రాక కార్మికులు అప్పులు చేసి పాఠశాలలో విద్యార్థులకు భోజన సౌకర్యం కల్పిస్తున్నారని ఆయన తెలిపారు. కనీసం విద్యార్థులకు ప్రభుత్వం కోడిగుడ్లు కూడా పెట్టలేని పరిస్థితి దాపురించిందని ఆయన విమర్శించారు. ప్రభుత్వం కోడిగుడ్ల బిల్లులు కూడా చెల్లించలేని దుస్థితి దాపరించిందన్నారు. దాదాపు మధ్యాహ్న భోజన బిల్లులు పది నెలలు గడుస్తున్న నేటికీ ఒక్క రూపాయి కూడా బిల్లులు రాలేదన్నారు. చెల్లించే వరకు మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బయట ఇస్తామని ఇస్తామని ఆయన హెచ్చరించారు. దశాబ్దాలుగా మధ్యాహ్న భోజన కార్మికులుగా పసిపిల్లలకు వంటలు వండి పెడుతున్నటువంటి కార్మికులకు కనీసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తింపు కార్డు కూడా ఇవ్వడం లేదని అంబేద్కర్ రాసిన రాజ్యాంగ హక్కులైన ప్రావిడెంట్ ఫండ్ ఈఎస్ఐ గ్రాట్యూటీ తదితర చట్టాలను అమలు చేయకుండా కట్టు బానిసల్లాగా వెట్టిచాకి చేపించుకుంటున్నారని ఆయన విమర్శించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఒక కార్మికురాలి కుటుంబం బతకడానికి కనీసం 26 వేల రూపాయల అవసరమని శాస్త్రబద్ధంగా తేల్చిందని కానీ ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు గౌరవ వేతనం పేరుతో రోజుకు 30 రూపాయలు నెలకు వెయ్యి రూపాయలు చొప్పున వేతనమిస్తూ అక్కడ సుప్రీంకోర్టుని ఇక్కడ రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రోజు కూలి గ్రామీణ ప్రాంతాల్లో 500 రూపాయలకు పైగానే ఉన్న ఈ కళ్ళు లేని కబోది సర్కార్లకు వెయ్యి రూపాయలు ఈ కార్మి కులకు ఏ మూలకు సరిపోతాయో కనబడకపోవడం విచారకరమైన విషయమని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో ఇచ్చిన జీవోను ఇప్పటికి సంవత్సరం దాటినా అమలు చేయడం లేదని వెంటనే మూడు వేల రూపాయల వేతన జీవుని అమలు చేయాలని పెరిగిన ధరలకు అనుగుణంగా వంట చార్జీలను పెంచాలని కొండన్న డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనంతో పాటు కనీస వేతన చట్టాన్ని అమలు చేస్తూ ఇతర అన్ని సమస్యలు పరిష్కరించాలని లేనియెడల ఈనెల 20వ తేదీ నుంచి నిర్వహించ సమ్మెకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు. అనంతరం వాళ్ళ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారికు అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ జిల్లా నాయకులు నర్సిములు, నారాయణ పేట జిల్లా ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన కార్మిక సంఘం లక్ష్మి రేఖ, రేణుక, సాలమ్మ, అనంతమ్మ, యెర్రమ్మ, సాయమ్మ, వరలక్ష్మి సత్యమ్మ, దేవమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలపై ప్రభుత్వ ధమనకాండను ఖండించండి





మక్తల్, సెప్టెంబరు 13(తీన్మార్ న్యూస్): తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీలు సమ్మె లో ఉంటె రాష్ట్ర ప్రభుత్వం మూసీ ఉన్న అంగన్వాడి కేంద్రాలపై దాడి చేయడం, కేంద్రం తాళాలు పగలగొట్టడం హేయమైనా చర్యని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, సిఐటియు జిల్లా గోవింద్ రాజ్ విమర్శించారు. ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు.
ప్రయోగించడము దమనకాండ కు పాల్పడిన అంగన్వాడీలు సమ్మె నుంచి వెనక్కి తగ్గేదే లేదని ప్రభుత్వానికి చేతనైతే అంగన్వాడీల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని అందుకు చర్చలకు దిగి రావాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల తాళం పగలకొడితే ప్రభుత్వం తన తలను తానే పగలకొట్టినట్లేనని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అంగనవాడి ల వేతనాలు 26వేల రూపాయలకు పెంచాలని అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ధనిక రాష్ట్రంలో బంగారు తెలంగాణలో రిటర్మెంట్ అయిన అంగన్వాడీలకు ఆసరా పింఛన్లు వర్తింపచేస్తామనడం అవమాన పరచడమేనని విమర్శించారు. మక్తల్ మూడవ రోజు జరిగిన ధర్నాలో యూనియన్ నాయకులు మంజుల, రాధిక, భాగ్యలక్ష్మి, నరసింగమ్మ, వెంకటమ్మ, గిరిజ, సుకన్య, యశోద, సురేఖ, వాణిశ్రీ, మినీ టీచర్స్ రేవతి, లింగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం



నారాయణపేట, సెప్టెంబరు 13(తీన్మార్ న్యూస్): నారాయణపేట జిల్లా, జాజపూర్ గ్రామానికి చెందిన చేన్నప్ప రక్తం తక్కువ ఉందని, నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేరగా రక్తం తక్కువ ఉందని, అక్కడ నిర్ధారించగా కుటుంబ సభ్యులు శక్తి ఫౌండేషన్ సంప్రదించగా శక్తి ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ దంతన్పల్లి ఉత్తేజ్ స్పందించి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త దానం చేయడం జరిగింది కార్యక్రమంలో శక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చింతన్పల్లి శివప్రసాద్ రెడ్డి, సందపూర్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ విజయం ఖాయం

**- టిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు భానుచందర్**



ఆలేరు, సెప్టెంబర్ 13 (తీన్మార్ న్యూస్): టిఆర్ఎస్ పాలనలోనే ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి చెందుతున్నదని టిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు మామిడాల భానుచందర్ అన్నారు. బుధవారం మండలంలోని కొలనుపాక లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల కోసం పాటుపడుతున్న ప్రభుత్వం గెలుపు ఖాయమన్నారు. ఏ నియోజకవర్గానికి రానన్న నిధులను ఆలేరు నియోజకవర్గానికి తీసుకువచ్చిన ఘనత ప్రభుత్వ విప్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలందరూ టిఆర్ఎస్ వైపు ఉండాలని మరోసారి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ యువజన విభాగం మండల ఉపాధ్యక్షుడు మిట్టపల్లి వీరస్వామి, వార్డు సభ్యులు జంగా పరుశ రాములు, బల్లెపు సంపత్, గుర్రాల బాలరాజు, తదితరులు ఉన్నారు.

# మృతుడి కుటుంబానికి రావుల ఆర్థిక సాయం



పెబ్బేరు, సెప్టెంబర్ 13(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండలం, రంగాపురం గ్రామానికి చెందిన కొక్కు కేశవులు (38)మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. ఇట్టి విషయాన్ని మండల టీడీపీ నాయకులు రాజశేఖర్ మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా రూ.5వేల ఆర్థిక సాయంగా పంపించగా మృతుడి కుటుంబానికి రాజశేఖర్, సితార వెంకటేశ్వర్లు కలసి అందజేశారు. ఈ కార్యక్రమంలో పిట్ట నాగేంద్రం, పులెందర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# లాలూ నాయక్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఈటెల రాజేందర్



దేవరకొండ, సెప్టెంబర్ 13(తీన్మార్ న్యూస్): డిండి మండల కేంద్రంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ కెతావత్ లాలూ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బిజెపి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మెన్ మాజీ మంత్రివర్యులు హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేంద్ర పాల్గొని కేక్ కట్ చేయించారు. అనంతరము అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బల్మూరి రాజు, కటికర్ల సురేష్, చెందు, తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం లో బిజెపి దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ, ఎలకుర్తి జైపాల్, ఎలకుర్తి రమేష్, నల్లగన్తుల వెంకటయ్య, డిండి ఎంపీటీసీ ఏటి రాధిక, సింకారు సైదా, వావిళ్ళ అంజి యాదవ్, గాయాల రాఘవ, సాయి గౌడ్, శ్రీను, జింఖా, పగిల్ల సాగర్, సంతోష్, కాసుల ద్రోణా చారి, పులిజాల రమేష్, గణేష్, అంజి, అజ్జు, పాండు, ఇట్టే రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు అందుకున్న సర్పంచ్ లక్ష్మీప్రసాద్ రెడ్డి



ఆలేరు, సెప్టెంబర్ 13(తీన్మార్ న్యూస్) స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 జిల్లాస్థాయి అవార్డును బుధవారం ప్రభుత్వ విప్ గొంగిరి సునీత మహేందర్ రెడ్డి, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి చేతుల మీదుగా మండలంలోని కొలనుపాక సర్పంచ్ ఆరుట్ల లక్ష్మి ప్రసాద్ రెడ్డి అందుకున్నారు. కొలనుపాక పంచాయతీ అవార్డు ఎంపిక కావడం పట్ల ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఓ సునంద, ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు,ఎంపీఓ సలీం, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

# టెట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

**- అదనపు కలెక్టర్ డిఎస్ వెంకన్న**




ములుగు, సెప్టెంబర్ 13 (తీన్మార్ న్యూస్): శుక్రవారం రోజున జిల్లాలో నిర్వహించబోతున్నటువంటి టెట్ పరీక్ష సంసిద్ధత కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా అదనపు కలెక్టర్ వెంకన్న జిల్లాలోని టెట్ పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరెంట్ మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసర్లు, కస్టోడియన్లు, హాల్ సూపరెంట్ లకు కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి అదనపు కలెక్టర్ వెంకన్న మాట్లాడుతూ టెట్ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలని, విధి నిర్వహణలో ఎటువంటి అలసత్వం వహించకూడదని పరీక్షల బోర్డు విధి విధానాలను అనుసరించి పరీక్షను నిర్వహించాలని అన్నారు. పరీక్ష నిర్వహణ సిబ్బందితో సహా అభ్యర్థులు కూడా ఎవరు కూడా సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ పరీక్ష కేంద్రంలోకి తీసుకు రాకూడదని వారు తెలిపారు. దీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి డిపాజిట్ సెంటర్లు ఉండవు అని తెలిపారు. అభ్యర్థులు వీలైతే ఒక రోజు ముందు పరీక్ష కేంద్రాన్ని సందర్శించినట్లయితే పరీక్ష రోజు ఇబ్బందికర వాతావరణం లేకుండా ఉంటుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్షా కేంద్రాల వైపు పరీక్ష సమయంలో బస్సులు సరిపడా నడపడం జరుగుతుందని వారు తెలిపారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాల వివరాల కోసం డీఈఓ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి టెట్ సెల్ హెల్ప్ డెస్క్ నెంబర్ 9010008345 నెంబర్ను సంప్రదించగలరని తెలిపారు. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతనే పరీక్షా కేంద్రంలోకి అనుమతించాలని చీఫ్ సూపరెంట్ మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్లను వారు కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ అప్పని జయదేవ్ మరియు డీఈఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్



నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి, సెప్టంబర్ 13(తీన్మార్ న్యూస్): విద్యార్థుల సంఖ్యకు సరిపడా తరగతి గదులు లేక ఇబ్బందులు ఈ విద్యా సంవత్సరం తగ్గిన విద్యార్థుల సంఖ్య, పట్టించుకోని ప్రజా ప్రతినిధులు పరిష్కరించాలని దాతలు ముందుకు వస్తే రాజకీయ శక్తులు అడ్డుకుంటున్న వైనం గతంలో వర్కటం పనులు పూర్తి చేయాలని వెళితే రాజకీయ శక్తులు అడుక్కున్నాయి. రోజురోజుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సమస్యను పరిష్కరించాలని మక్తల్ బిఆర్ఎస్ నేత విజెఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. మక్తల్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక ఆత్మకూరులో చదువుతున్న మక్తల్ ప్రాంత విద్యార్థులు ఆత్మకూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అనుగుణంగా తరగతి గదులు లేవని దీంతో విద్యార్థి విద్యార్థినీలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యార్థులు మక్తల్ బిఆర్ఎస్ నేత అధినేతవర్కటం జగన్నాథ్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు అరవింద్ స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు, కేవలం 6 ఉన్నాయి అని అన్నారు.

# జిల్లా స్థాయి ఉత్తమ గ్రామపంచాయతీ గా శాఖాపూర్ వై, గ్రామం



పెబ్బేరు, సెప్టెంబర్ 13(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండలం, శాఖాపూర్ వై గ్రామం, జిల్లా స్థాయి ఉత్తమ గ్రామపంచాయతీగా ఎంపికైనందున శాఖాపూర్ వై, గ్రామ సర్పంచ్ మేకల రవికుమార్ యాదవ్, పంచాయితీ కార్యదర్శి శేఖర్ రెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జడ్పీ చైర్ పర్సన్ ఆర్ లోకనాథ్ రెడ్డి, జిల్లా స్థాయి ఉత్తమ గ్రామ పంచాయతీ ప్రశంస పత్రం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మేకల రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆశీస్సులతో శాఖాపూర్ వై గ్రామ ప్రజల సహకారంతో జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. మును ముందు గ్రామ ప్రజల సహకారంతో శాఖాపూర్ వై గ్రామం ఇంకా అభివృద్ధి పథంలో దూసుకుపోయి రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు రావాలని రాష్ట్ర స్థాయిలో మరిన్ని అవార్డులు రివార్డులు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యంపిపి ఆవుల శైలజ కురుమూర్తి, జిల్లా అన్ని శాఖల అధికారులు, ఎంపీడీవో ఏపీవో, తదితరులు పాల్గొన్నారు.

# పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డిని పరామర్శించిన జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి



వెంకటాపూర్, సెప్టెంబర్ 13 (తీన్మార్ న్యూస్): వెంకటాపూర్ మండలం పాలంపేట పిఏసిఎస్ చైర్మన్ దూదిపాల చంద్రారెడ్డి మాతృమూర్తి దూదిపాల యశోదమ్మ మంగళవారం రోజు మృతిచెందగా విషయం తెలుసుకున్న ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి వెంకటాపూర్ బారాస మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి స్థానిక ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్ జెడ్పిటిసి రుద్రమదేవి అశోక్ తో కలిసి వచ్చి వారి స్వగృహమైన రామంజపూర్ లో యశోదమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి యశోదమ్మ అకాల మరణం చాలా బాధాకరమని భగవంతుడు వారి కుమారులకు కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుతూ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్ జెడ్పిటిసి గై రుద్రమదేవి అశోక్ డిసిసిబి డైరెక్టర్ నర్సాపూర్ పిఏసిఎస్ చైర్మన్ మాదుగుల రమేష్ గ్రామ కమిటీ అధ్యక్షులు పిన్నింటి రవీందర్ రెడ్డి తిమ్మాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు కొంతం రాజయ్య పార్టీ నాయకులు బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చంటి భద్రయ్య రామ్మోహన్రావు అల్మియా నరిగ రాజకుమార్ మాజీ సర్పంచ్ మారుపెల్లి భద్రయ్య మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు బుర్ర రాజు రేణిగుంట్ల శరత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములకు సరిహద్దులు ఏర్పాటు చేసి రక్షించాలని సిపిఎం వినతి





దామెర, సెప్టెంబర్ 13 (తీన్మార్ న్యూస్): దామెర మండలంలోని ముస్త్యలపల్లి గ్రామంలో ప్రభుత్వ భూములు అన్యకాంతం అవుతున్నాయని, వాటిని రక్షించి హద్దులను ఏర్పాటు చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో దామెర మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిప్యూటీ తాహాసిల్దార్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి మాట్లాడారు. ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి జాగాలు ఇవ్వమంటే, ప్రభుత్వము ఇవ్వడం లేదని, ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేదలను, స్థలాలు ఖాళీ చేయించడం కోసం చర్యలు తీసుకునే ప్రభుత్వము, ప్రభుత్వ భూములను కొంతమంది అక్రమంగా దారులు ఆక్రమించుకొని, పట్టాలు చేసుకుంటే, ఎందుకు స్పందించడం లేదని, గతంలో ఎస్సారెస్పీ కెనాల్ లో భూమి కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చిన, మళ్లీ అదే భూమిని పట్టా చేసుకొని, అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో వాటిని ఆక్రమించుకొని, లబ్ధి పొందుతున్న వారి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, నిరుపేదలు గుడిసెలు వేసుకుంటే అనేక భయభ్రాంతులకు గురి చేసే ప్రభుత్వము, భూములను ఆక్రమించుకుంటే, ఎందుకు స్పందించడం లేదని, ముస్త్యాలపల్లి, గ్రామంలో సర్వేనెంబర్ 218, 219 సర్వే నిర్వహించి ప్రభుత్వ భూములకు సరిహద్దులు ఏర్పాటు చేసి వాటిని రక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొగ్గేల తిరుపతి, ప్రజా సంఘాల నాయకులు, గోవిందు ప్రతాప్, దామెర రమేష్, గ్రామస్తులు గణేష్ గట్టయ్యలతో పాటు మహిళలు పాల్గొన్నారు.

# మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కి గజ్వేల్ పట్టణ మత్సకారులు వినతి అందజేత



గజ్వేల్, సెప్టెంబర్ 13 (తీన్మార్ న్యూస్): బుధవారం గజ్వేల్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక మరియు మత్సశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కి గజ్వేల్ పట్టణ ముదిరాజ్ మత్సకారులు వినతి పత్రం అందివ్వడం జరిగింది. జిల్లా మత్సశాఖ కార్యలయం నుండి 23 మంది సభ్యులకు స్కిల్ టెస్టు (వృత్తి నైపుణ్యత ) పెట్టి అర్హులుగా గుర్తించి 2019 సంవత్సరంలొ ప్రొసిడింగ్ కాపీ కూడ ఇచ్చారు. కానీ ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీలు, మత్సశాఖ నుంచి వచ్చే సహకార పథకాలు అందుతలేవని తెలిపారు. మరియు కార్యక్రమంలో మత్సశాఖ గుర్తింపు కార్డులు కూడ గజ్వేల్ పట్టణ ముదిరాజ్ లకు ఇవ్వలేదు అని ఆవేదన వ్యక్తం చేస్తూ ఇట్టి సమస్యను పరిష్కరించి మాకు త్వరితగతిన న్యాయం చేయాలని మంత్రిని మరియు ఫిషరీస్ జిల్లా ఏడిని కోరారు. ఈకార్యక్రమంలో గుంటుకు సామి ,కేశమైన భాస్కర్, జంగం సుధాకర్, చిక్కుడు ప్రసాద్, రాజు, బాకీ నర్సింలు, కాళ్ళసాయి, గుంటుకు నర్సింగ్, కనకరాజు, చిక్కుడు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి సహాయం అందజేసిన గట్టు నిఖిల్



తుర్కపల్లి, సెప్టెంబర్ 13(తీన్మార్ న్యూస్): మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన మిర్యాల సాయమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే బిఆర్ఎస్ మండల యువ నాయకులు గట్టు తేజస్ నిఖిల్ వెంటనే వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం ఆ కుటుంబానికి 50 కిలోల బియ్యంతో పాటు నెల రోజుల సరిపడు ఇంటి సామాగ్రిని అందజేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పనగట్ల రాజనర్సయ్య, ఉపసర్పంచ్ సీత రాజు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బాలలింగం, నారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూసాని వెంకటేష్, మండల యూత్ ప్రెసిడెంట్ జాలిగం కృష్ణ, వార్డ్ మెంబెర్ సిద్దేంకి మహేష్, సోషల్ మీడియా కన్వీనర్ జూకంటి శ్రీకాంత్, కో కన్వీనర్ ఇలేష్, యూత్ నాయకులు మహాదేవుని భాను, మాదాపూర్ యూత్ ప్రేసిడెంట్ ఎరుకల శ్రీకాంత్, బిఆర్ఎస్ నాయకులు పనగట్ల లక్ష్మణ్, స్వామి, కోడూరి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తల భారీ ర్యాలీ

- అధికారులు అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టటం అన్యాయం
- అంగన్వాడి ఉద్యోగస్తుల వేతనాలు పెంచాలి
- ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి డిమాండ్

దేవరకొండ, సెప్టెంబర్ 13(తీన్మార్ న్యూస్): అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేవరకొండ లో జరిగిన అంగన్వాడీ ల సమ్మె మూడవ రోజు దేవరకొండ లో ఐసీడీఎస్ కార్యలయం నుండి బస్టాండ్ వరకు అంగన్వాడి లు బారి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ మూడు రోజులుగా రాష్ట్రంలో ఏఐటీయూసీ, సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి లు సమ్మె చేస్తున్న చర్చలు జరపకుండా ఐసిడిఎస్ కమిషనర్, ప్రభుత్వం అంగన్వాడీ లపై వత్తిడి తెస్తూ జిల్లా లో పిడి ల ను సీడీపీఓ ల ఎంపిడివో ల నుంచి వత్తిడి చేపిస్తున్నారు అని ఆరోపించారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కారం చూపకుండా సమ్మె విచ్ఛిన్నం చెయ్యాలను కోవటం తగదు అని అన్నారు. సెంటర్ల తాళాలు ఇవ్వాలి అని బలవంతం చేస్తు, తాళాలు పగల గొట్టడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. బెదిరింపులతో ఉద్యమాన్ని ఆపలేరు అని అన్నారు. గత 48 ఏళ్లుగా ఐసిడిఎస్లో గౌరవ వేతనం పేరుతో వెట్టి చాకిరి చేపిస్తూ మహిళల శ్రమ దోపిడీ పాలకులు చేస్తున్నారు అని అన్నారు. భద్రతలేని బ్రతుకులు చాలి చాలని వేతనమ్ తో ఇంకా ఎన్ని ఏళ్ళు పనిచేయాలి అని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణం ప్రభుత్వం చర్చలు జరిపి హామీలు అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్కు పది లక్షలు ఆయాకు ఐదు లక్షలు ఇవ్వాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, భీమా వర్తింపజేయాలని, పెండింగ్లో ఉన్న టిఏ డీఏలు వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. ఈ సమ్మె కు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహ రెడ్డి, గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి అర్ అంజయ్య నాయక్, సంగీభావం తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా అద్యక్షులు నూనే రామస్వామి, అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు వనం రాధిక, మమత, అరుణ, సుజాత, మనేమ్మ గోపిక, మహిత, కవిత, మంగ, వినోద, కళావతి, విజిత, పద్మ, సువార్త, రెడ్డి బాయి, ప్రభావతి, లావణ్యజ్యోతి, కమిలి, మోతిబాయిచూక్లి, పార్వతి, యాదమ్మ, మంగా, సొంలి, లక్ష్మి, సరస్వతి, నారమ్మ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వి ఆంజనేయులు, ఏఐటీయూసీ డివిజన్ కోషాదికారి జే వెంకట్ రాములు, ఏ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ప్రాజెక్ట్ నగర్ లో గ్రామ సభ నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





గోవిందరావుపేట, సెప్టెంబర్ 13 (తీన్మార్ న్యూస్): బుధవారం గోవిందరావుపేట మండలం ప్రాజెక్ట్ నగర్ లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ తో కలిసి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత రెండు నెలల క్రితం కురిసిన భారీ వర్షాలతో ప్రాజెక్టునగర్ గ్రామమంతా జలమయం అయ్యి ముగ్గురు కొట్టుకుపోయి మృతి చెందారని అన్నారు. లోతట్టు ప్రాంతం నుండి ఎగువ ప్రాంతానికి తరలించాలని గత వారం కొంత మంది గ్రామస్తులు కలిసారని, ఈ సందర్భంగా గ్రామ సభ నిర్వహించి వారికి పలు సూచనలు అందించారు. ప్రాజెక్టు నగర్ గ్రామానికి చెందిన గ్రామస్తులంతా ఒకే తాటిపై ఉండి గ్రామపంచాయతీ నుండి ఏకగ్రీవ తీర్మాణం అందిస్తే ఎగువ ప్రాంతాల్లో భూమి కేటాయిస్తామని, అందుకు అందరు అంగీకరించి తమకు రాత పూర్వకంగా నివేదిక అందిస్తే ప్రభుత్వానికి తెలియపరచి, పై అధికారులతో మాట్లాడి వెంటనే భూమిని కేటాయిస్తామని గ్రామస్తులకు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ నాగపద్మజా, డిపిఓ వెంకయ్య, ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ రాజకుమార్, ఎంపీడీవో ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి పర్యటన విజయవంతం చేయాలి

## మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి



వెంకటాపూర్, సెప్టెంబర్ 13 (తీన్మార్ న్యూస్): వెంకటాపూర్ మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు రమణారెడ్డి మాట్లాడుతూ ములుగు జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతం దిశగా అధిష్టానం బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షునిగా కాకులమర్రి లక్ష్మణ్ బాబుని నియమించిన తర్వాత మొట్టమొదటిసారిగా వెంకటాపూర్ మండలం విచ్చేస్తున్న సందర్భంగా నేడు ఉదయం 10 గంటలకు అనగా (తేదీ.14.9.2023) గురువారం పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీ బాబు జెడ్పి చైర్మన్ బారాస పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి వెంకటాపూర్ మండలంలో పర్యటించి ప్రపంచ యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని సందర్శించి రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని అనంతరం 11 గంటలకు వెంకటాపూర్ మండల కేంద్రంలో బారాస ముఖ్య కార్యకర్తల సమావేశం జరుగును కావున మండలంలోని ప్రజాప్రతినిధులు ఎంపీపీ, జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్లు, పిఏసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, ఎంపీటీసీలు, మండల కో ఆప్షన్ సభ్యులు, జాగృతి నాయకులు, మండల పార్టీ అధికార ప్రతినిధి, జిల్లా పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు మండల పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు గ్రామ కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు పార్టీ నామినేటెడ్ చైర్మన్లు పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ పిఏసిఎస్ చైర్మన్లు రైతుబంధు జిల్లా కమిటీ సభ్యులు మండల కమిటీ గ్రామ కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు పార్టీ కుటుంబ సభ్యులు ముఖ్య కార్యకర్తలు ఉదయం రేపు ఉదయం 11 గంటలకు హాజరు కాగలరని ఒక ప్రకటనలో బారాస వెంకటాపూర్ మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి కోరారు.

# బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు



రాజపేట, సెప్టెంబర్ 13(తీన్మార్ న్యూస్): మండలంలోని సోమారం గ్రామం నుండి టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి సుమారు 50 మంది పెద్ద ఎత్తున చేరారు. సోమారం గ్రామ మాజీ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సోమిరెడ్డి, సిద్ధిరాంరెడ్డి తో పాటు బిఆర్ఎస్ నాయకులు ఈదునూరి పవన్ కుమార్ రెడ్డి, జొన్న నర్సిరెడ్డి, నాతుల రామచంద్ర రెడ్డి, సిలం రామచంద్ర రెడ్డి, పుప్పాల నర్సింలు, మెడబోయిన సత్తయ్య, జంగదాస్, బత్తుల ఎల్లయ్య, తమ్మడి శ్రీను, సాయి మల్లయ్య, వెంకటాపురం స్వామి దాస్, ఏనుగుల నర్సిరెడ్డి, పిలుట్ల చంద్రమౌళి, నారెడ్డి మంజుల, సిద్ధారెడ్డి, పిలుట్ల శంకరయ్య, జంగ రామచంద్రయ్య, బలనర్సయ్య, పరుశురాములు, భూమయ్య, యాది రెడ్డి, శంకరయ్య, ఆనందం తదితరులు, కాంగ్రెస్ లోకి చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జగన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమిలే మహేందర్ గౌడ్, యువజన నాయకులు ఇంజ నరేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా బుడిగ పెంటయ్య, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# యాచారం మండల కేంద్రం లో గానుగ నూనె తయారీ

**- గానుగ నూనె వైపు మొగ్గు చూపుతున్న ప్రజలు**
**- ఆరోగ్య ప్రధాయినిగా సాంప్రదాయ వంట నూనె**
**- పాల్గొన్న యాచారం మండలం ఎంపీపీ కొప్పు సుకన్య బాషా,**
**- జెడ్పీటీసీ చిన్నోల జంగమ్మ యాదయ్య,**
**- బిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్**

యాచారం, సెప్టెంబర్ 13(తీన్మార్ న్యూస్): యాచారం మండల కేంద్రం లో గానుగ నూనె తయారీ ప్రారంబోత్సవం లో యాచారం మండలం ఎంపీపీ కొప్పు సుకన్య బాషా, జెడ్పీటీసీ చిన్నోల జంగమ్మ యాదయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఇప్పుడంతా ఉరుకులు పరుగుల జీవితం, తీరికలేని పనులతో కాలంతో పరుగెత్తాల్సి వస్తోందని దీంతో అనేక అనారోగ్య సమస్యలు మనల్ని వేధిస్తున్నాయని, దీనికి తోడు కొత్త వైరస్‌లు, వేరియంట్లు అంటూ రోజుకో జబ్బు పుట్టుకొస్తోంది అని, ఇలాంటి సమయంలో ప్రతి ఒక్కరూ ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని ఏ ఆహారం వండాలన్నా నూనె వాడడం తప్పనిసరి, తినే ఆహారం రుచిగా ఉండాలంటే వంట నూనె మంచిదై ఉండాలి అని అన్నారు. దీంతో కల్తీ ఆహారానికి దూరంగా ఉంటూ పాత పద్ధతిలో ఆహార పదార్థాలు తయారు చేసుకోవాటనికి ప్రజలు మొగ్గు చూపుతున్నారని, ఆరోగ్యంపై దృష్టి సారించి గానుగ నూనె రుచి చూస్తున్నారు అని అన్నారు. ప్రజల్లో ఆరోగ్య స్పృహ పెరుగుతున్నకొద్దీ రసాయనాలు వాడకుండా తయారు చేసే కట్టె గానుగ వంట నూనెలకు తిరిగి ఆదరణ పెరుగుతోంది అని అన్నారు. ఈ సందర్భంగా గానుగ నూనె ఫ్యాక్టరీ ముఖ్య కార్యనిర్వాహక అధికారి గుర్రం విజయ లక్ష్మి నరేష్ మాట్లాడుతు ప్రస్తుతం మారుతున్న జీవనశైలిలో రిఫైన్డ్ చేసిన ప్లాస్టిక్ కవర్లలో లభించే నూనెలు వచ్చి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. తినే నూనె లో పోషకాలు తగ్గడంతో ప్రజలు వ్యాధుల బారిన పడాల్సీవస్తోంది. దీంతో మళ్లీ పాతపద్దతులలో చెక్క గానుగ నూనెలను ఉపయోగించేంధుకు ప్రజలు ఉత్సాహం చూపిస్తున్నారు అన్నారు. పల్లీలు, నువ్వులు, కొబ్బరి, ప్రొద్దుతిరుగుడు, కుసుమ లాంటి వాటితో సంప్రదాయ పద్ధతి ద్వారా నూనెను తయారు చేస్తున్నామని, గానుగ నూనెలను తక్కువ ఉష్ణోగ్రతల వద్ద తయారు చెయ్యడం వల్ల అందుకే వాటికి చక్కటి రుచి, సువాసన లతో పాటుగా పోషకాలు చెక్కు చెదరకుండా ఉంటాయని, సహజంగా నూనె గింజల లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు-ఈ, ఒమేగా-3, ఒమేగ-6, ఫ్యాటియాసిడ్లు, బయేఫైనాడ్లు మొదలగునవి గానుగ నూనెల్లో పుష్కలంగా ఉంటాయి అని, అందువల్ల గానుగ నూనె వైపు ప్రజలు



మొగ్గు చూపుతున్నారు. కావున కల్తీనూనె అనేది ఏవిధంగా ఉంటుందో మనం అర్థం చేసుకోవచ్చు, మావద్ద పల్లి నూనె, కొబ్బరినూనె, నువ్వుల నూనె, బద్దంనూనె, కుసుమ నూనెలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అందుకే అందరికీ అందుబాటులో తెచ్చేందుకు యాచారం లో గానుగ నూనె తయారి సంస్థను నెలకొల్పమన్నారు. ఈ యొక్క కార్యక్రమం లో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ లు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, తధితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు అందజేత




రాజాపేట, సెప్టెంబర్ 13(తీన్మార్ న్యూస్): రాజపేట మండలం, రేనికుంట గ్రామ పంచాయితీ కి జిల్లా స్థాయి స్వచ్ సర్వేక్షణ గ్రామీణ 2023 అవార్డు ఎంపిక కాగా బుధవారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్ కుమార్ చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ బూరుగు భాగ్యమ్మ నర్సిరెడ్డి, పంచాయతి కార్యదర్శి పవన్ కుమార్ లు అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమములో ఆర్డిఓ నాగిరెడ్డి, డిపిఓ సునంద, ఎంపిడిఓ జ్ఞాన ప్రకాష్, ఎంపీఓ దినకర్, తదితరులు పాల్గొన్నారు

# నేతన్నలను ఆదుకోరా?

**- బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని**



నకిరేకల్ ప్రతినిధి, సెప్టెంబర్ 13(తీన్మార్ న్యూస్): చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని అన్నారు. బుధవారం నకిరేకల్ మున్సిపాలిటీ కేంద్రంలో పద్మశాలి కాలనీలో గడప గడపకు ఏనుగు గుర్తు ను పరిచయం చేస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నారు. బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం జియో ట్యాగింగ్ వల్ల ఇంట్లో ఒక్కరికే లబ్ది చేకూరుతుంది అని అన్నారు. మరి రంగులు అద్దె వారు, చిన్న చిన్న పనులు చేసే వారు చేనేత కార్మికులు కారా అని అడిగారు. జియో ట్యాగింగ్ వల్ల చేనేత కుటుంబాలు నష్టపోతున్నారు అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం కోసం, చేనేత రంగ అభివృద్ధికి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాయని పత్రికల్లో ప్రకటనలు చూస్తూనే ఉన్నాం. కానీ వాస్తవానికి చేనేత కార్మికులకు ఆసరా పింఛన్లు తప్ప మరో పథకం అందడం లేదన్నది ముమ్మాటికీ నిజం అన్నారు. అత్యధిక ఓటర్లున్న పద్మశాలీలకు ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా సరైన పథకాలు అందించి చేనేత కార్మికులను ఆదుకున్న పాపాన పోలేదు అని అన్నారు. చెప్పుకొని మురువు చూసుకొని ఏడువు' నానుడి నేటికీ నిజం. చేనేత కార్మికుల సంక్షేమం కోసం పాటు పడని నాయకుల వల్ల నేడు నేతన్నలు అత్యంత దయనీయ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు అని అన్నారు. నాయకులు ఎన్నికల సమయానికి ఓటు బ్యాంకుగా పద్మశాలీలను ఉపయోగించుకుంటున్నారు తప్ప, వారికి ఎలాంటి ఉపయోగకరమైన పథకాలు అందించకపోవడం శోచనీయం. ఫలితాలు ఇవ్వని పథకాలు చేనేత మిత్ర పథకం ద్వారా 40 శాతం నూలు రాయితీ, నేతన్నకు చేయూత తదితర పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని కొన్ని నెలల క్రితం వార్తల్లో వచ్చింది. కానీ వార్తల్లో వచ్చే ప్రతి పథకం చేనేత కార్మికులకు అందుతుందని అనుకోవడం అంతకు మించిన పొరపాటు లేదు. అసలు ఈ పథకం అమలులో ఉందో లేదో కూడా చేనేత కార్మికులకు తెలియదు అని అన్నారు. 50 సంవత్సరాలు పైబడిన ప్రతి నేత కార్మికుడికి పెన్షన్ 2000 రూపాయలు ఇస్తామని ప్రభుత్వం కొద్ది మందికే ఇవ్వడం విచారకరం. వారికి జీఐ ట్యాగ్ లేనందున పెన్షన్ పొందలేకపోతున్నారు. ఆ ట్యాగ్ కోసం ప్రయత్నించినా ప్రభుత్వం స్పందించడం లేదు. ఐక్యంగా పోరాడాలి. నేతన్నలకు ప్రభుత్వ పథకాలే కాక, వారు నేచిన బట్టలకు మార్కెటింగ్ సౌకర్యం లేకపోవడం పెద్ద సమస్యగా మారింది. అసలే ముడిసరుకు కొనుగోలు కోసం ఎక్కువ దూరం వెళ్లాల్సి వస్తుంది. దీంతో రవాణా ఖర్చులు అదనంగా భరించాల్సి వస్తోందని గ్రామాల్లోని నేత కార్మికులు పలుమార్లు ఆవేదన వ్యక్తం చేసినా ఫలితం శూన్యం. ప్రభుత్వ ఆస్పత్రులు, పాఠశాలలో యూనిఫాం దుస్తుల కోసం చేనేత కార్మికులు నేసిన గుడ్డను ప్రభుత్వం కొనుగోలు చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలని విన్నవించినా ఫలితం లేకుండా పోయింది. అత్యధిక ఓటర్లైన పద్మశాలీలకు నాయకులు ఎన్నికల సమయంలో ఏదో ఒక ఆశ చూపి ఓట్లు వేయించుకునుడు ప్రతీ ఎలక్షన్స్ సమయంలో జరిగేదే. నాయకులు ప్రతిసారి వారి ఓట్ల ద్వారా గెలుపొంది ఆ తరువాత వారికి ఎలాంటి ప్రయోజనకరమైన పథకాలు ఇవ్వకపోవడం సిగ్గుచేటు.





అంతేకాదు పద్మశాలీలు రాజకీయంగా ఎదగకుండా ఎలాంటి పదవి అవకాశాలు కల్పించకుండా అణిచివేతకు గురిచేస్తున్నారు. అందుకే చేనేత కార్మికులందరూ ఐక్యంగా పోరాడి తమ హక్కులు పరిరక్షించుకోవాల్సిన అవసరం ప్రతి చేనేత కార్మికుడికి ఉంది. ఇకనైనా ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకొని వారికి అండగా నిలవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నియోజకవర్గ మహిళ కన్వీనర్ మర్రి శోభ, కేతేపల్లి మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్, సీత యశ్వంత్, జగదీష్, కృష్ణ, యోగి, మల్లేష్, బిఎస్పి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు ను వెంటనే రెవిన్యూ డివిజన్ గా ప్రకటించాలి



**- అతహర్ డిమాండ్**

భువనగిరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13(తీన్మార్ న్యూస్): జిల్లాలోని ఆలేరు మున్సిపాలిటీ ని రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు అతహర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అతహర్ మాట్లాడుతూ జిల్లా లోని ఆలేరు ఒక అసెంబ్లీ నియోజకవర్గం అయినప్పటికీ అభివృద్ధి లో వెనుకంజలో ఉందని ఆలేరు అభివృద్ధి చెందాలంటే రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయడమే మార్గమని అన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత ఆలేరు ను రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తామని స్వయంగా చెప్పారని అయినా ఇప్పటికి అది అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొద్ది రోజుల క్రితమే రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ లో కొత్తగా నాలుగు రెవిన్యూ డివిజన్ లను ఏర్పాటు చేసినపుడు ఆలేరు ను ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే ముఖ్యమంత్రి కేసీఆర్ తో మాట్లాడి ఆలేరు ను వెంటనే రెవిన్యూ డివిజన్ గా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

# సిఐటియు ఆధ్వర్యంలో యాచారం మండల తాసిల్దార్ కార్యాలయం ముందు 3వ రోజు అంగన్వాడి నిరవధిక సమ్మె

**- మద్దతు తెలిపిన తెలంగాణ రైతు సంఘం, సిఐటియు, కార్మిక సంఘం**

యాచారం, సెప్టెంబర్ 13(తీన్మార్ న్యూస్): సిఐటియు ఆధ్వర్యంలో యాచారం మండల తాసిల్దార్ కార్యాలయం ముందు 3వ రోజు అంగన్వాడి నిరవధిక సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ సమ్మె చేస్తున్నటువంటి అంగన్వాడి ఉద్యోగులను బెదిరించడం సరైంది కాదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్వాడి ఉద్యోగులు పనిచేస్తున్నారని వీరంతా మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు ఎక్కువ మంది ఉన్నారని గత 48 సంవత్సరాలుగా ఐసిడిఎస్ లో పని చేస్తూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని వీరికి కనీస వేతనం పెన్షన్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ధ సౌకర్యాలు ఏమి ప్రభుత్వం నేటికీ కల్పించలేదని అన్నారు. దీనివల్ల అంగన్వాడి ఉద్యోగులు చాలా తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. దేశంలోని కొన్ని రాష్ట్రాలలో అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని అన్నారు. ధనిక



రాష్ట్రమైన తెలంగాణ రాష్ట్రం కూడా అంగన్వాడి ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని వారి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెండ్యాల సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్, యాచారం మండల మాజీ వైస్ ఎంపీపీ శ్రీమన్నారాయణ, ధర్మన్నగూడ ఉపసర్పంచ్ పాండు చారి, అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, యూనియన్ నాయకులు యాదమ్మ అండాలు, ప్రేమలత, విజయలక్ష్మి, పద్మ,చాంద్ సుల్తానా, విమల, రమణ, సుజాత తదితరులు, పాల్గొన్నారు.

# టీకాలు వేయించాలి

**- మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు**





రాజోలి, సెప్టెంబర్ 13(తీన్మార్ న్యూస్): గర్భిణీ స్త్రీలకు శిశువులకు వ్యాధినిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు తెలిపారు. రాజోలి మండల కేంద్రము లోని రాజోలి ఏ, బి,సి సబ్ సెంటర్ లలో జరుగుతున్న టీకా ప్రోగ్రామ్ ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఎన్ఎమ్ లకు, ఆశా వర్కర్లు కు ఇమ్మ్యునైజేసన్ గురించి పలు సూచనలు సలహాలు తెలియజేశారు. ప్రతి గర్భిణీ స్త్రీలకు శిశువులకు బుదవారం రోజు సబ్ సెంటర్ లో టీకాలు వేయాలని, శనివారం సబ్ సెంటర్ పరిధిలోని గ్రామాలలో టీకాలు తప్పనిసరిగా వేయాలని ఆయన అన్నారు. ఆశా వర్కర్లు ఇంటింటికి తిరిగి గర్భిణీ మహిళలను, పిల్లలను టీకా కేంద్రం నకు తరలించి టీకాలు వేయించాలని, అలాగే గర్భిణీ స్త్రీలు ఎత్తు, బరువు చూడాలని, అలాగే ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు,ఐరన్ కాల్షియం మాత్రలు ఇవ్వాలనీ ఆయన అన్నారు. గర్భిణీ స్త్రీలు,శిశువుల పేర్లు నమోదు చేసివారికి ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. అలాగే గర్భిణీ స్త్రీలు కాన్పు ఇంటిదగ్గర కాకుండా రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోనే కాన్పు కావాలని అన్నారు, ఏఎన్ఎమ్ లు ఆశా వర్కర్లు వైద్య ఆరోగ్య సిబ్బంది అందరూ కలిసి ప్లాన్ ప్రకారం ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి సూపర్ వైజర్ జయప్రకాష్, హెల్త్ అసిస్టంట్ రంజిత్ కుమార్, ఏఎన్ఎమ్ మద్దమ్మ, సువర్ణ, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆక్వారంగం.. ఆశాభంగం..!

అమలాపురం:కొంతకాలంగా విదేశాలకు ఎగుమతుల్లేక, గిట్టుబాటు ధరల్లేక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న ఆక్వా రైతులకు ప్రభుత్వం తాజాగా మరో ఝలక్ ఇచ్చించి. రొయ్యల చెరువులకు ఇప్పటివరకు అందిస్తున్న విద్యుత్తు రాయితీని ఈ-ఫిష్ సర్వే ఆధారంగా ఎత్తివేసేందుకు రంగం సిద్ధం చేస్తోంది. దీని ఆధారంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా సగంపైగా ఆక్వా సర్వీసులకు ఫిబ్రవరి నుంచి విద్యుత్తు రాయితీని ఎత్తి వేశారు. తాజా నిర్ణయంతో రైతులు ఆందోళన బాట పట్టేందుకు సిద్ధమవుతున్నారు. రెండుమూడు నెలలుగా క్షేత్ర స్థాయిలో సచివాలయ మత్స్యశాఖ సహాయకులతో ఈ-ఫిష్ సర్వే నిర్వ హించి, దాని ఆధారంగా విద్యుత్తు రాయితీకి అర్హులైన రైతుల జాబితా రూపొందించి, వారికి మాత్రమే రాయితీ వర్తింపజేయాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా సర్వే నంబర్ల ఆధారంగా అక్కడ సాగవుతున్న పంటను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఆక్వా జోన్‌లో ఉండి, నిబంధనలకు అనుగుణంగా సాగవుతున్న రొయ్యల చెరువులను మాత్రమే సిబ్బంది ఆన్‌లైన్ చేశారు. దీంతో ప్రభుత్వం మంజూరు చేసిన అనుమతుల ప్రకారం సాగవుతున్న చెరువులకు మాత్రమే రాయితీ వర్తింపచేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా



సాగవుతున్నచెరువులకు రాయితీ తొలగించనున్నట్లు తెలుస్తోంది. ఆక్వా చెరువులకు అనుమతులు, ఆన్‌లైన్‌లో వివరాల నమోదు మత్స్యశాఖ సిబ్బంది పని. నెలకిందట వరకు నిర్వహించిన గ్రామసభల్లో ఆక్వా జోన్ పరిధిలోకి వచ్చిన సర్వే నంబర్ల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదుచేసినా గెజిట్ ఇప్పటికీ విడుదల చేయలేదు. గతంలో కొందరు అధికారులు ఇష్టారీతిన తప్పుడు సర్వే నంబర్ల ఆధారంగా అనుమతులు మంజూరు చేయగా.. అక్రమంగా అనుమతులు పొందిన రైతులు ఈ-ఫిష్ సర్వేలో అడ్డంగా దొరికిపోయారు.

# నూతన బస్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన గట్టు నిఖిల్

తుర్కపల్లి, సెప్టెంబర్ 13(తీన్మార్ న్యూస్): మండలంలోని మాదాపూర్ గ్రామంలోని మెయిన్ రోడ్డు వద్ద గట్టు నిఖిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బస్ స్టేషన్ నిర్మాణానికి గట్టు నిఖిల్ ఫౌండేషన్ ఫౌండర్ & చైర్మన్, బిఆర్ఎస్ యువ నాయకులు గట్టు తేజస్వి నిఖిల్ శంఖుస్థాపన చేశారు.. ఈ కార్యక్రమంలో మాదాపూర్ సర్పంచ్ యాట పెంటయ్య, ఉపసర్పంచ్ సీత రాజు, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పనగట్ల రాజనర్సయ్య, మార్కెట్ కమిటి డైరెక్టర్ భూసాని వెంకటేష్, మండల యూత్ ప్రెసిడెంట్ జాలిగం కృష్ణ, వార్డ్ మెంబర్లు సిద్ధేంకి మహేష్, పగిడిపల్లి నరేష్,మోత్కుపల్లిభిక్షపతి, సీనియర్ నాయకులు మహాదేవుని బాలలింగం, సీత నారాయణ, కోడూరి కొమురయ్య, కోడూరి అంజనేయులు, సోషల్ మీడియా కన్వీనర్ జూకంటి శ్రీకాంత్, కో కన్వీనర్ ఇలేష్, విద్యార్థి సెక్రటరీ జనరల్ గుళ్ళని వెంకటేష్, యూత్ నాయకులు మహాదేవుని భాను, మాదాపూర్ యూత్ ప్రేసిడెంట్ ఎరుకల శ్రీకాంత్,



నాయకులు పనగట్ల లక్ష్మణ్, స్వామి,పనగట్ల వెంకటేష్, పాముల వెంకటేష్,గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లు, ఆయాల నిరవధిక సమ్మె

**- అమ్మ పోషణ లో కీలక పాత్ర పోషిస్తున్న వారికి ఆటుపోట్లు**

**- హక్కుల కొరకు పోరాటం**



అనుముల, సెప్టెంబర్ 13(తీన్మార్ న్యూస్): అనుముల మండల కేంద్రము లో సిఐటియు ఆద్వర్యంలో అనుముల, తిరుమలగిరి సాగర్, నిడమనూరు, పెద్దవూర, మండల పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు నిరవధిక సమ్మె నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అవుత సైదులు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడీ టీచర్ల, ఆయాల డిమాండ్లను పరిష్కరించాలని కోరినట్టు తెలిపారు. అదేవిధంగా శాంతియుతంగా నిర్వహిస్తున్న సమ్మె ను అంగన్వాడీ టీచర్లను, ఆయాలను ప్రాజెక్టు సూపర్ వైజర్, సిడిపివో అధికారులు బెదిరింపులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. సమ్మె చేస్తున్న వారికి తెలియకుండ సూపర్ వైజర్లు, సిడిపివో అధికారులు అంగన్వాడీ సెంటర్ లలో తాళములు పగలగొడుతున్నారని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాల య్నొక్క డిమాండ్లు ప్రధానంగా అంగన్వాడీ టీచర్లు, ఆయాల ను ప్రభుత్వ ఉద్యోగుల గా గుర్తించాలి, కనీస వేతనం రూ.26000 /- ఇవ్వాలి, గ్రాడ్యుయేటి కల్పించాలి, ఆరోగ్య భద్రతా కార్డ్ లు ఇవ్వాలి, బి.యల్.వో. డ్యూటీ లు రద్దు చేయాలి, ఈ.యస్.ఐ, ఫింఛను సౌకర్యం కల్పించాలి, రిటైర్మెంట్ బెనిఫిట్ గా అంగన్వాడీ టీచర్లకి రూ.10,00,000/- ఆయాలకి రూ.5,00,000/- ఇవ్వాలి, ఉద్యోగం చేస్తూ మరణించిన వారి కి అంగన్వాడీ టీచర్లకి, ఆయాలకి మట్టి ఖర్చులకు రూ.30,000/- ఇవ్వాలి, ఉద్యోగ చేస్తూ మరణించిన వారి య్నొక్క కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలి, (కారుణ్య నియామకం) రాష్ట్ర ప్రభుత్వం యొక్క స్కీమ్ లు అన్ని వర్తించాలని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అవుత సైదులు, అంగన్వాడీ యూనియన్ అధ్యక్షురాలు అంబటి మణేమ్మ, ఉపాధ్యక్షురాలు షేక్ ఫర్విన్, ప్రధాన కార్యదర్శి ప్రసన్న లక్ష్మీ, కార్యదర్శి యాదమ్మ, సుగుణమ్మ, కోశాధికారి యల్లమ్మ, అచ్చమ్మ, శాంతమ్మ, అంగన్వాడీ టీచర్లు నీలా, వసుంధర, నాగేంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మినీ అంగన్వాడి టీచర్లను మెయిన్ అంగన్వాడీలుగా అప్ గ్రేడ్

**- జీవో జారీ చేసిన సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు**

**- జిల్లా అధ్యక్షురాలు మల్లిక**



రామన్నపేట, సెప్టెంబర్ 13(తీన్మార్ న్యూస్): మినీ అంగన్వాడీ టీచర్లను మెయిన్ అంగన్వాడీలుగా అప్ గ్రేడ్ చేస్తూ జీఓ జారీ చేసిన సీఎం కెసిఆర్ కు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షురాలు తాందారి మల్లిక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న 3989 మంది మినీ అంగన్వాడీ టీచర్లను ఎలాంటి షరతులు లేకుండా మెయిన్ అంగన్వాడీ లుగా అప్గ్రేడ్ చేసి, కేంద్రానికి అప్గ్రేడ్ జీఓ ను పంపిన రాష్ట్ర ప్రభుత్వానికి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. దీనికి సహకరించిన మంత్రి సత్యవతి రాథోడ్ ,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లకు యాదాద్రి భువనగిరి జిల్లా తరపున కృతజ్ఞతలు తెలిపారు. టీచర్ విధులు, ఆయా విధులు రెండు నిర్వర్తిస్తూ అదనంగా ప్రభుత్వం అప్పజెప్పే బిఎల్ ఓ డ్యూటీ, ఎన్ హెచ్ డి పల్స్ పోలియో లాంటి ఎన్నో పనులు చేస్తూ కష్టాలను ఎదుర్కొన్నామని, ప్రభుత్వం గుర్తించి మెయిన్ అంగన్వాడీ లుగా అప్గ్రేడ్ చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# జర్నలిస్టుల అందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలి

**- బీఎస్పీ రామన్నపేట ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నరసింహా**




రామన్నపేట, సెప్టెంబర్ 13(తీన్మార్ న్యూస్): మండలంలో ఉన్న జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలను కేటాయించాలని ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నరసింహ బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతోకాలంగా జర్నలిజం వృత్తిగా భావించి విలేకరులుగా పనిచేస్తున్నారని తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్రమరువలేనిదని, ఈ వృత్తి మీదనే ఇష్టంతో ఎంతోమంది సామాజిక సేవలో భాగంగా ఎలాంటి వేతనాలు లేకుండా ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధిగా నిరంతరం పనిచేస్తూ ఉన్నారని అన్నారు.


# జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిని నియమించాలి

**- కలెక్టర్ ను కోరిన మైనార్టీ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎండీ.షానూర్**



భువనగిరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13(తీన్మార్ న్యూస్): జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిని నియమించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణ రెడ్డిని కలిసి మైనార్టీ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎండీ.షానూర్ వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మరియు సిబ్బంది లేక కార్యాలయంలో పనులు సరైన సమయంలో జరగక ఇబ్బంది పడుతున్నారని విషయాన్ని కలెక్టర్ కి తెలపారు. దానికి వారు సానుకూలంగా స్పందించి త్వరలో మైనార్టీ జిల్లా సంక్షేమ అధికారిని మరియు సిబ్బందిని ఏర్పాటు చేస్తారని తెలిపారు.

# తెలంగాణలో పెరుగుతున్న అడవుల విస్తీర్ణం



హైదరాబాద్,: క్షీణించిన అడవులకు పునర్వైభవం తీసుకొచ్చేలా అటవీశాఖ ప్రత్యేక కార్యాచరణను రూపొందించింది. సర్కిల్లా వారీగా అడువుల పునరుజ్జీవన అభివృద్ధి పనులను చేపడుతున్నారు. అవసరమైన చోట ప్లాంటేషన్లు, నర్సరీలు, ఫారెస్టు రోడ్లు, ఫైర్ లైన్లు, వాచ్ టవర్లు, బేస్ క్యాంపులు, వన్యప్రాణుల సంరక్షణ నీటికుంటలు, గడ్డి మైదానాలు, చెక్ డ్యాంలు, రాతి కట్టడాలు, కందకాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగానే భద్రాద్రి సర్కిల్ పరిధిలోని ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో చేపట్టిన అటవీ పునరుజ్జీవ పనులతో ఆ ప్రాంతాల్లో క్షీణించిన అడువులు పునరుజ్జీవం పోసుకున్నాయి. అటవీ శాఖ తీసుకుంటున్న చర్యల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో అడవుల విస్తీర్ణం క్రమంగా పెరుగుతోంది. భద్రాద్రి సర్కిల్ పరిధిలో క్షీణించిన అడవులకు పునర్వైభవం తీసుకురావటంలో భాగంగా ఎన్నో వినూత్న కార్యక్రమాలను అటవీశాఖ చేపట్టింది. ఇందులో భాగంగానే 340 ఫారెస్టు బ్లాకుల్లో 6,29,442 హెక్టార్ల విస్తీర్ణంలోని అటవీ ప్రాంతాలలో పునరుజ్జీవన పనులను చేపట్టారు. 361 కి.మీ. మేర అటవీ సరిహద్దుల వెంబడి కందకాలు తవ్వారు. మొత్తం 8619 బౌండరీ పిల్లర్లను గడిచిన ఐదేళ్లలో ఏర్పాటు చేశారు. 71 కి.మీ మేర అటవీ సరిహద్దుల వెంబడి ఇనుపకంచెలను ఏర్పాటు చేశారు. 9.3 కి.మీ.మేర అర్బన్ ఫారెస్ట్ బ్లాక్‌ల సరిహద్దుల వెంబడి రక్షణ గోడలను నిర్మించారు. 819 కి.మీ.మేర అటవీ సరిహద్దు కందకాలపైన గచ్చకాయ ప్లాంటేషన్లను చేపట్టారు. అటవీ ప్రాంతాల్లో జలసంరక్షణ చర్యలలో భాగంగా 5214 రాతికట్టడాలను, 388 నీటికుంటలు, 88 చిన్న నీటి కుంటలు, 314 చెక్ డ్యాంలు, 29 వాచ్ టవర్లను నిర్మించారు. అడవుల్లో అటవీ అధికారులు స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా 369 కి.మీ.మేర ఫారెస్ట్ రోడ్లను గడిచిన ఐదేళ్ల కాలంలో నిర్మించారు. అటవీ ప్రంతాల్లో సిబ్బంది నివాసం కోసం 55 గృహాలను నిర్మించారు. అడవులలో మంటలు నివారణ కోసం 3773 కి.మీ. మేర ఫైర్ లైన్లను ఏర్పాటు చేశారు. క్షీణించిన అటవీ ప్రాంతాలల్లో 14,012 హెక్టార్లలో ప్రాలంటేషన్లను పెంచారు. 469 హెక్టార్ల విస్తీర్ణంలో గడ్డి మైదానాలను ఏర్పాటు చేశారు. అడవిలో వాగుల వెంబడి 740 కి.మీ.మేర వెదురు ప్లాంటేషన్లను పెంచారు. క్షీణించిన అటవీ ప్రాంతాలలో 43,980 హెక్టార్లలో అటవీ పునరుజ్జీవన చర్యలను సైతం చేపట్టారు. స్థానిక వృక్ష గడ్డి జాతుల సంరక్షణకోసం 2239 హెక్టార్లలో కలుపు మొక్కలను తొలగించారు. భద్రాద్రి సర్కిల్ పరిధిలో చేపట్టిన అటవీ పునర్జీవన చర్యలతో మొత్తం 340 ఫారెస్ట్ బ్లాకులకు గానూ52 బ్లాకుల్లో 100 శాతం, 38 బ్లాకుల్లో 80 నుంచి 99 శాతం, 59 ఫారెస్టు బ్లాకుల్లో 60 నుంచి 79 శాతం, 51 ఫారెస్ట్ బ్లాకుల్లో 40 నుంచి 59 శాతం, 34 ఫారెస్ట్ బ్లాకుల్లో 40 శాతం కంటే తక్కువ విస్తీర్ణంలో అడవులు పునరుజ్జీవనం పొంది కొత్త జీవకళను సంతరించుకున్నాయి. ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా అడవుల స్థితిగతులమీద ఇటీవల విడుదల చేసిన గణాంకాల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 632 చ.కి.మీ.మేర అటవీ విస్తీర్ణం పెరిగింది. దేశంలోనే ఇది రెండవ అతిపెద్ద పెరుగుదల అటవీ విస్తీర్ణం. ఈ పెరుగుదల 2019-2021 మధ్యకాలంలో జరిగింది. ఇందులో సింహభాగం భద్రాద్రి సర్కిల్‌కే చెందుతుంది. ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలో చేపట్టిన అటవీ పునరుజ్జీవన పనులను కాంపా ప్రధాన అటవీ ముఖ్య అటవీ సంరక్షణ అధికారి లోకేష్ జైస్వాల్ గురువారం పరిశీలించారు. గత మూడు రోజులుగా అటవీ ప్రాంతాల్లో ఆయన విస్తృతంగా పర్యటించి అడవుల అభివృద్ధి, వన్యప్రాణుల సంరక్షణ కోసం సిబ్బందకి సలహాలు, సూచనలు చేశారు.

# త్వరలో జియో ఎయిర్ ఫైబర్ సేవలు..




రిలయన్స్ జియో త్వరలో కొత్త సర్వీస్‌ను యూజర్లకు అందుబాటులోకి తీసుకురానుంది. సరికొత్త వైఫై సర్వీస్‌లను జియో ఎయిర్‌ఫైబర్ పేరుతో జియో తీసుకు వస్తున్నది.కొద్ది నెలల్లోనే రిలయన్స్ జియో ఈ సేవలను దేశవ్యాప్తంగా అందుబాటు లోకి తీసుకు రానున్నట్లు ఆర్ఐఎల్ ప్రెసిడెంట్ కిరణ్ థామస్ తెలిపారు. ప్రస్తుతం మనం ఉపయోగిస్తున్న వైఫై సేవలు కేబుల్ ద్వారా అందిస్తున్నారు. రిలయన్స్ జియో సేవలు పొందేందుకు వైర్‌తో పాటు మోడెమ్‌ను ఉపయోగించాల్సి ఉంటుంది. ప్రస్తుతం జి యో గిగా ఫైబర్ ఇదే తరహాలో పని చేస్తోంది. జియో ఎయిర్ ఫైబర్‌కు కేబుల్ వేయాల్సిన అవసరంలేదు. ఇది ఒక సింగిల్ డివైజ్. దగ్గరలోని జియో టవర్ నుంచి వీటికి సిగ్నల్స్ అందుతాయి. దీని ద్వారా సాధారణ బ్రాడ్‌బ్రాండ్ తరహాలోనే స్పీడ్ ఇంటర్‌నెట్ సేవలను యూజర్లు పొందవచ్చని కంపెనీ తెలిపింది. వెయ్యి చదరపు అడుగుల దూరం వరకు యూజర్లు వైఫై సేవలు పొందవచ్చు. ఈ డివైజ్‌ను ఇళ్లలో, ఆఫీసుల్లో ఎక్కడైనా వినియోగించు కోవచ్చు. జియో ఎయిర్ ఫైబర్ యాప్ సాయంతో యూజర్లు నియంత్రించ వచ్చు. యాప్ ద్వారా కొన్ని వెబ్‌సైట్‌లను కూడా యూజర్లు బ్లాక్ చేసు కోవచ్చు. సాధారణ రైటర్ ఏర్పాటుకు అవసరమైనట్లుగానే ఎయిర్ ఫైబర్ ఇన్‌స్టాలేసన్ కోసం సాంకేతిక నిపుణుల అవసరం ఉండదు. ప్లగ్ అండ్ ప్లే విధానంలో ఇది పని చేస్తుందని రిలయన్స్ జియో తెలిపింది. జియో ఎయిర్ ఫైబర్‌లో క్రికెట్ మ్యాచ్‌ల మల్టి వీడియో స్ట్రీమ్స్‌ను పొందవవచ్చు. ఒకే సారి పలు కెమెరా కోణాల్లో అల్ట్రా హై డెఫినేషన్‌తో చూడొచ్చని జియో తెలిపింది.రిలయన్స్ జియో సినిమా త్వరలో యూజర్ల కు సబ్‌స్క్రిప్షన్ ప్లాన్స్ అందించనుంది. వీటి ద్వారా రుసుము వసూలు చేయానున్నట్లు తెలిపింది. ప్రస్తుత ఐపీఎల్ క్రికెట్‌ను ప్రసారాలను మాత్రం ఉచితంగా అందిస్తామని తెలిపింది. ఐపీఎల్ ప్రసారాలను ఉచితంగా ఇవ్వడంతో విపరీతంగా ఆదరణ పొందుతున్నది. రికార్డ్ స్థాయిలో వీక్షకులు రిలయన్స్ సినిమాలో ఐపీఎల్ మ్యాచ్‌లను చూస్తున్నారు. జియో సినిమా స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ నుంచి కొత్త సినిమాలు, వెబ్ సీరిస్‌లు, మ్యూజిక్ వీడియోలతో యూజర్లకు అందుబాటులోకి తీసుకు వస్తున్నది. జియో సినిమా ఓటీటీల మాదిరిగానే నెల, మూడు, ఆరు నెలలు, సంవత్సర చందాలతో రానుందని తెలుస్తుంది. ఐపీఎల్‌ను మాత్రం ఉచితంగానే వీక్షించే వీలు కల్పించనున్నట్లు తెలిపింది. జియో సినిమా నుంచి మూడు ప్లాన్లు ఉంటాయని ప్రచారం జరుగుతున్నది.

# గ్లోబల్ పరిస్థితులు బాగోలేవన్న ఆర్ధిక శాఖ...



ఈ ఆర్ధిక సంవత్సరం అప్రమత్తంగా ఉండాల్సిందేనని ఆర్ధిక శాఖ హెచ్చరించింది. నెలవారి సమీక్షలో భాగంగా మంగళవారం నాడు ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ అభిప్రాయపం వ్యక్తం చేసింది.దేశంలో వ్యవసాయ ఉత్పత్తి తగ్గుతుందని అంచనా వేశారని, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయని, ఆర్థిక మాంద్యం భయాలు ఉన్నాయని ఈ పరిస్థితుల మూలంగా మన దేశం మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపింది. ద్రవ్యోల్బణం, ఆర్థిక వృద్ధి విషయంలో సానుకూల అంశాలు ఉన్నప్పటికీ, భౌగోళిక పరిస్థితులు ప్రభావితం చేసే అవకాశం ఉన్నందున ప్రస్తుత పరిస్థితుల్లో ఎలర్ట్ గా ఉండాలని తెలిపింది. ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఏడీబీ) మన ఆర్ధిక వ్యవస్థ వృద్ధిరేటు 6.5 శాతం వరకు ఉంటుందని అంచనా వేసినట్లు పేర్కొంది. ప్రధానంగా ఎలినినో పరిస్థితుల మూలంగా వర్షాలు తక్కువ పడే అవకాశం ఉందని, దీని వల్ల కరువు పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉంది. ఉత్పత్తి తగ్గిపోతుంది, ధరలు పెరగడంతో పాటు భౌగోళిక, రాజకీయ పరిణామాలు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అస్థిరత వంటి ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యమని ఆర్ధిక సమీక్ష పేర్కొంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్ధిక వ్యవస్థ బలంగానే ఉందన్నారు. కరోనా నుంచి కోలుకోవడం, భౌగోళిక రాజకీయ ప్రతికూల అంశాలు, గ్లోబల్ ఆర్థిక వ్యవస్థల మందగమనం వంటి సవాళ్లు ఎదురైన్పటికీ మన దేశ ఆర్థిక వ్యవస్థ పనితీరు మెరుగ్గా ఉందని సమీక్ష పేర్కొంది. ప్రపంచంలో ప్రధాన ఆర్ధిక వ్యవస్థలు బలహీనంగా ఉన్నప్పటికీ మన ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు 7 శాతంగా ఉండటం మన బలాన్ని సూచిస్తుందని పేర్కొంది. సూక్ష్మ ఆర్ధిక వ్యవస్థ పనితీరు మెరుగ్గాఉండటంతో కరెంట్ అకౌంట్ లోటు తగ్గడం, ద్రవ్యోల్బణ ఒత్తిడి క్రమంగా తగ్గిపోతున్నదని పేర్కొంది. ద్రవ్యోల్బణ నియంత్రణ కోసం వడ్డీ రేట్లు పెంచినప్పటికీ మన బ్యాంకింగ్ వ్యవస్థ బలంగా ఉందని తెలపింది. ఆర్ధిక రంగంలో ఆర్బీఐ పర్యవేక్షణలో బ్యాంకింగ్ వ్యవస్థ పటిష్టంగా ఉందని తెలిపింది. బ్యాంక్‌ల ఆస్తుల పరిమాణంతో సంబంధం లేకుండా ఆర్ధిక స్థిరత్వంపై ద్వైవార్షిక అంచనాలతో పటిష్టంగా ఉందని పేర్కొంది. స్థూల ఒత్తిడి పరీక్షలు కూడా వ్యక్తిగత బ్యాంక్‌ల్లో ఎప్పటికప్పుడు నిర్వహిస్తారు. హెల్డ్ టూ మెచ్యూరిటీ సెక్యూరిటీలలో పెట్టుబడి 23 శాతం డిపాజిట్లకు పరిమితం చేశారు. ఇది ప్రతికూల మార్కెట్ పరిణామాల నుంచి ఆస్తి విలువను సమర్ధవంతంగా నిరోధించడాన్ని ప్రతిబింబిస్తుంది. ఫిక్స్‌డ్ డిపాజిట్లు 63 శాతం వరకు నిర్ణయిత కాలపరిమితితోఉన్నందున వీటిని వేగంగా ఉపసంహరించుకోవడం కుదరదు. ఇలాంటి చర్యల మూలంగా అమెరికా, ఐరోపా బ్యాంక్‌ల మాదిరిగా సంక్షోభంలో పడే అవకాశం లేదని ఆర్థిక సమీక్ష స్పష్టం చేసింది. అమెరికా, ఐరోపా దేశాల్లో వడ్డీరేట్లు పెంచడంతో అక్కడ అమెరికాలో సిలికాన్ వ్యాలీ బ్యాంక్ (ఎస్‌వీబీ), ఐరోపాలో క్రెడిట్ సూజ్ బ్యాంక్‌లు పతనం అయ్యాయి.


## సూడాన్ నుండి పౌరుల తరలింపులో

# చైనా నావికా బలగాలు



బీజింగ్ : సైనిక ఘర్షణలతో సతమతమవుతున్న సూడాన్ నుండి చైనీయులను తరలించేందుకు నావికా బలగాలను మోహరించినట్లు చైనా రక్షణ మంత్రిత్వ శాఖ గురువారం తెలిపింది. ఇప్పటికే పలు దేశాలు రోడ్డు, వైమానిక, సముద్ర మార్గాల ద్వారా తమ పౌరులను, ఎంబసీ సిబ్బందిని తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నాయి. ఆర్మీ, పేరా మిలటరీ బలగాల మధ్య ఘర్షణల కారణంగా ఇప్పటికే వందలాదిమంది చనిపోయారు. ఆహారం,నీరు, మందులు, ఇంధనం వంటి వాటికి తీవ్ర కొరత ఏర్పడింది. ఈ నేపథ్యంలో మంగళవారం నుండి 72గంటల పాటు కాల్పుల విరమణ అమల్లోకి రావడంతో ఇటీవల కాలంలో సహాయక చర్యలను ముమ్మరం చేశారు. సూడాన్‌లో భద్రతా పరిస్థితులు మరింత క్షీణిస్తున్నాయని చైనా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రతినిధి తన్ కెఫెరు తెలిపారు. సూడాన్‌లో చైనీయుల కాపాడేందుకు గానూ బుధవారం నావికా దళాలను మోహరించామని చెప్పారు. మొదటి దశలో భాగంగా ఇప్పటివరకు1500మందిని చైనా తెలిపింది. అయితే తాజాగా ప్రజలను తరలించేందుకు ఎన్ని నౌకలను మోహరించిందీ వివరాలు వెల్లడించలేదు. సూడాన్ వాణిజ్య భాగస్వామిగా గతేడాది మధ్య నాటికి 130కి పైగా కంపెనీలు సూడాన్‌లో పెట్టుబడులు పెట్టాయని చైనా తెలిపింది. ఏప్రిల్ 25-27 తేదీల మధ్య 800మంది చైనీయులను తరలించనున్నట్లు విదేశాంగ శాఖ ప్రతినిధి మావో నింగ్ తెలిపారు.

# ఉక్రెయిన్‌కి నాటో సైనిక సహాయం...!



కీవ్ : రష్యాతో కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో నాటో దేశాలు, ఉక్రెయిన్‌కు 98శాతానికి పైగా యుద్ధ వాహనాలను అందచేశాయని నాటో చీఫ్ గురువారం తెలిపారు. 1550కి పైగా సాయుధ వాహనాలతో పాటూ 230 ట్యాంకులు, ఇతర సామాగ్రిని అందచేసినట్లు నాటో సెక్రటరీ జనరల్ జేన్స్ స్టోలెన్‌బర్గ్ తెలిపారు. సభ్య దేశాలు కూడా అపారమైన మొత్తంలో మందుగుండును పంపినట్లు చెప్పారు. 9కి పైగా బ్రిగేడ్లకు శిక్షణ ఇచ్చామన్నారు. ఈ కొత్త బ్రిగేడ్లలో 30వేల మందికి పైగా సైనికులు వున్నారని అంచనా.

వీటినుంటితో ఉక్రెయిన్ బలమైన స్థితిలో వుందని, రష్యా అక్రమిత భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకోగల పరిస్థితిలో వుందని స్టోలెన్‌బర్గ్ బ్రస్సెల్స్‌లో విలేకర్లకుచెప్పారు. ఉక్రెయిన్ మిలటరీని మరింత బలోపేతం చేసేందుకు31నాటో దేశాలు కట్టుబడి వున్నాయనిస్టోలెన్‌బర్గ్ తెలిపారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సుదీర్ఘమైన ఫోన్ సంభాషణ జరిపినట్లుఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వెల్లడించిన నేపథ్యంలో నాటో చీఫ్ వ్యాఖ్యలు వెలువడ్డాయి. కాగా, జెలెన్‌స్కీ, జిన్‌పింగ్ ఫోన్ చర్చలకు రష్యా పెద్దగా స్పందించలేదు.కాగా,ఈ పరిణామం ఉక్రెయిన్‌లో పోరునుఆపేందుకు ఉపకరిస్తుందా అని ప్రశ్నించగా,ఘర్షణలను అంతమొందించడానికి, రష్యా నిర్దేశించిన అన్ని లక్ష్యాలను సాధించేందు కు దారితీసే ఏపరిణామాన్నైనా తాము స్వాగతించడానికి సిద్ధంగా వున్నామని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ తెలిపారు. చైనా, ఉక్రెయిన్ నేతలు ద్వైపాక్షిక, వాణిజ్య చర్చలు జరిపారనిపెస్కోవ్ తెలిపారు.

## నిర్ధేశించిన ప్రాంతాల్లో తక్షణమే
# కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



మెదక్, : జిల్లాలో నిర్ధేశించిన ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులకు సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ రమేషతో కలిసి సంబంధిత అధికారులు, తహసీల్దార్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతుల్లో ధైర్యం కల్పించేందుకు తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఎక్కడైనా ధాన్యం కొట్టుకుపోయిందా అని మెదక్, హవేళిఘనపూర్, పాపన్నపేట, రామాయంపేట తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. తడిసిన ధాన్యం ఉంటే ఆరబెట్టుకొని కేంద్రాలకు తీసుకురావాలని, మిల్లులలో కటింగ్ లేకుండా చూడాలన్నారు. ప్రతీ కేంద్రంలో టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తేమను కొలిచే యంత్రాలు, కాంటాలు అవసరం మేరకు ఉండేలా చూసుకోవాలన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 104 కేంద్రాలు ఏర్పాటు చేసి 129 మంది రైతుల నుంచి 1,051 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో డీఎసవో శ్రీనివాస్, డీఆర్డీవో అడిషనల్ పీడీ భీమయ్య, జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఆశాకుమారి, జిల్లా మార్కెటింగ్ అధికారి రియాజ్, ఆర్డీవో సాయిరామ్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు. తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో గడ, స్పెషల్ డెవల్‌పమెంట్ ఫండ్ కింద చేపట్టిన వివిధ రకాల పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. తూప్రాన్ అతిథి గృహంలో గడ ప్రత్యేక అధికారి ముత్యంరెడ్డితో కలిసి తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో గడ, ఎస్‌డీఎఫ్ కింద చేపట్టి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ.. సీఎం నియోజకవర్గంలోని ఈ మండలాల్లో ప్రగతి ముగింపు దశలో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని, ఇంకా ప్రారంభించని పనులకు టెండర్లు ఆహ్వానించి వెంటనే పనులు మొదలు పెట్టి పూర్తయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. గ్రామసభల్లో తీర్మానాలతో సర్పంచు ఆధ్వర్యంలో పనులు చేపట్టేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో 2014 నుంచి వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం మంజూరైన గడ, ఎస్‌డీఎఫ్ నిధులు, వాటితో పూర్తయిన పనులు, కొనసాగుతున్న, ఇంకా ప్రారంభించని పనులకు సంబంధించిన వివరాలను కలెక్టర్ వివరించారు. చివరిదశలో ఉన్న పనులు, రూ. 10లక్షల లోపు పనులను మే 5నాటికి పూర్తయ్యేలా చూడాలని, మరికొన్ని పనులు జూన్ 15 నాటికి పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. తూప్రాన్ పట్టణంలోని డబుల్ బెడ్‌రూం ఇళ్లలో పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు కలెక్టర్ ఆదేశించారు. మనోహరాబాద్‌లో నిర్మిస్తున్న పీహెచ్‌సీ కేంద్రాన్ని జూన్ 2నాటికి సిద్ధం చేయాలని సూచించారు. సీఎసఆర్ నిధుల సమీకరణకు కృషి చేయాలని జిల్లా పరిశ్రమల అధికారి కృష్ణమూర్తికి తెలిపారు. సమావేశంలో జడ్పీ సీఈవో వెంకటశైలేష్, పంచాయతీరాజ్ ఈఈ సత్యనారాయణరెడ్డి, ఆర్డీవో శ్యాంప్రకాశ్, మిషన్ భగీరథ ఈఈ కమలాకర్, మున్సిపల్ కమిషనర్ మోహన్, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, డిప్యూటీ ఈఈలు, ఏఈలు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# గిరిజనం గోడు వినే వారే కరువు



బుట్టాయగూడెం: గిరిజనుల అభివృద్ధే ప్రధాన అజెండాగా అర్ధ శతాబ్దం క్రితం నిర్మించిన కేఆర్‌పురం ఐటీడీఏకు ఇన్‌చార్జిల పాలన ఇంకెంత కాల మంటూ గిరిజనులు తీవ్ర ఆగ్రహావేశాలను వ్యక్తం చేస్తు న్నారు. నెల లుగా కాలంగా కార్యాలయం చుట్టూ తిరగడం తప్ప సమస్యలు పరిష్కారం కావడం లేదంటూ ఆదివాసీ లు గగ్గోలు పెడుతున్నారు. అడపాదడపా ఇన్‌చార్జిలు వచ్చిపోతు న్నా వినతులు తీసుకోవడమేకాని పరిష్కారా లు శూన్యమని వాపోతున్నారు. రెగ్యులర్ ఐఏఎస్‌ను పీవోగా నియమించాలన్న విజ్ఞప్తిని గాలికి వదిలేశారు. ఇప్పటికే రెగ్యులర్ పీవో లేక ఏడు నెలలు దాటింది. ఇదే అంశాన్ని ఇటీవల జరిగిన జిల్లా సమీక్ష కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే బాలరాజు ప్రస్తావించి పీవోను నియమించాలంటూ కోరడం గమనార్హం. ఒకప్పుడు గిరిజనుల అభివృద్ధిలో గిటు రాయిగా నిలిచిన ఐటీడీఏ నేడు పెద్దదిక్కులేక వెలవెలబోతోంది. నెలలు తరబడి ఇన్‌చార్జిల పాలనలో మగ్గిపోతోంది. నెలలు గడుస్తున్నా కొద్దీ ఇన్‌చార్జ్‌లు మారుతున్నారే తప్పా రెగ్యులర్ అధికారి మాటే లేదు. ఏడు ఏజెన్సీ మండలాలతో పాటు మైదాన ప్రాంతంలోని లక్షలాది మంది గిరిజనులకు ఏ అభివృద్ధి పథకం కావాలన్నా, సమస్యలు పరిష్కారించబడాలన్నా గిరిజనులు ఇక్కడే దరఖాస్తులు సమర్పించాలి. కొన్ని సంవత్సరాలుగా అధికారులు లేక పేరుకే ఐటీడీఏ అన్నట్టుగా మారింది. ప్రస్తుతం ఇక్కడ కీలక పోస్టులైన పీవో, డీడీ, మేనే జర్, డిప్యూటీ మెడికల్ ఆఫీసర్ మరికొన్ని పోస్టుల్లో ఇన్‌చార్జీలే కొనసాగుతున్నారు. చాలాకాలం తర్వాత ఐటీడీఏ కు రెగ్యులర్ పీవోగా ప్రభుత్వం శ్రీనుకు మార్‌ను నియమిం చినా అనతి కాలంలోనే ఆయన 2022 అక్టోబరులో చింతూరు ఐటీడీ ఏకు బదిలీ అయ్యారు. ఇంతవరకు రెగ్యులర్ పీవో రాలేదు. ఏజెన్సీలో మంచినీరు, రోడ్లు, మౌలిక సదుపాయాలు, వాగులు, వంతెనలు, సంక్షేమ పథకాలు అమలు, విద్య, వైద్యం అనేకరకాల సమస్యలు ఉన్నా పరిష్కారానికి నోచుకోవడంలేదని గిరిజనులు వాపోతున్నారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో అనేకమంది నిర్వాసితులుగా మారారు. వీరంతా పునరావాస కాలనీల్లో ఉంటున్నారు. ఆ కాలనీల్లో కనీస సౌకర్యాలు లేవని వారు గగ్గోలు పెడుతున్నా పట్టించుకున్న నాథుడే లేడు. చాలా కాలనీలకు నేటికీ శ్మశాన వాటికలు లేక అవస్థలు పడుతున్నారు. బాధలు చెప్పుకుందామంటే వినే నాథుడే లేడు. ఒకప్పుడు వారం వారం జరిగే గిరిజన దర్బార్ కు వచ్చే గిరిజనులతో కిటకిటలాడే ఐటీడీఏ నేడు జనాలు రాక వెలవెలబోతోంది. ప్రస్తుతం జేసీ ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. ఇన్‌చార్జ్‌ల పాలన ఇంకెంతకాలానికి తప్పుతుందోనంటూ ఏజెన్సీ ఆదివాసీలు ఎదురు చూస్తున్నారు.

# చెరువు గట్టుకు శ్మశానం మట్టి



కాళ్ళ, : మంచినీరు చెరువు గట్టు బలోపేతానికి శ్మశాన వాటికలో మట్టిని వాడటంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ సోమవారం స్పందనలో ఫిర్యాదు చేశారు. కాళ్ళ మండలం పెదఅమిరం గ్రామ పంచాయతీ పరిధిలోని మంచినీటి చెరువుని (అబ్బాయి చెరువు) ఇటీవల పూర్తిస్థాయిలో నింపేందుకు చర్యలు చేపట్టారు. దీనికి ఒకపక్క గట్టు బలహీనంగా ఉండ టంతో దాన్ని పటిష్ట పరిచేందుకు పంచాయతీ పాలకవర్గం చర్యలు చేపట్టింది. ఇదంతా బాగానే ఉన్నా గట్టు పటిష్ఠానికి శ్మశాన వాటికలోని మట్టి తీసుకురావడంపై గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని ఓ ప్రాంత ప్రజలకు ఇదే నీటిని తాగునీటిగా ఉపయోగిస్తున్నారు. శ్మశాన వాటికలో కళేబరాలు పూడ్చి ఉన్న మట్టి కలుషితమైందని, ఈ మట్టిని ఎలా తెచ్చి పూడుస్తారంటూ గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం నల్లరేగడి మట్టి అందుబాటులో ఉన్నా దాన్ని ఉపయోగించుకోకుండా అధికార పార్టీలో ఉన్నామన్న అహంకారంతో కాసులకు కక్కుర్తిపడి పాలకవర్గం ఇటు వంటి చర్యలకు పాల్పడిందంటూ మాజీ సర్పంచ్ భర్త ఇల్లా హరిరామకృష్ణ గ్రామానికి చెందిన పడవల మార్క్ జిల్లా కలెక్టర్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ విషయం తెలుసుకున్న పాలకవర్గం, సిబ్బంది ఈ పనులను నిలిపివేసి మరో ఘనకార్యానికి ఒడిగట్టారని విమర్శించారు.గ్రామంలో కోనేరు చెరువు ప్రాంతంలో గతంలో ఫిల్డర్ బెడ్స్ నిర్మాణానికి సుమారు రూ.4 లక్షలతో పూడ్చిన మట్టిని ఈ చెరువు గట్టు పటిష్టపరచడానికి ఎటువంటి తీర్మానం,అనుమతులు లేకుండా పంచాయతీ నిధుల దుర్వినియోగానికి పాల్పడుతోందంటూ ఆరోపించారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

# నిషేధిత జాబితాలో పట్టాభూములు



సంగారెడ్డి : పట్టా భూములు కొనుగోలు చేసి మ్యూటేషన్ కోసం దరఖాస్తు చేయగా సదరు స్థలం నిషేధిత జాబితాలో ఉందంటూ సంగారెడ్డి జిల్లాలోని రెవెన్యూ అధికారులు కాలయాపన చేస్తున్నారు. ఒక సర్వేనెంబర్ సబ్‌డివిజన్‌పై కోర్టులో కేసు ఉంటే మొత్తం సర్వేనెంబర్‌నే నిషేధిత జాబితాలో చేర్చారు. కోర్టులో కేసు తేలినా ఎలాంటి వివాదం లేని తమ వ్యవసాయ భూమిని ఆరు నెలలుగా మ్యూటేషన్ చేయకుండా కలెక్టరేట్‌లో పెండింగ్‌లో ఉంచారని బాధిత రైతులు మల్లికార్జునరావు, మంజునాథరెడ్డి ఆవేదన చెందారు సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం శివానగర్‌లో సర్వే నెంబర్ 19, ఆలో గల 5 ఎకరాల 20 గుంటల వ్యవసాయ భూమిని రైతులు మల్లికార్జునరావు, మంజునాథరెడ్డి కొనుగోలు చేశారు. ఇదే సర్వేనెంబర్ సబ్ డివిజన్‌లో గల 6 ఎకరాల 28 గుంటల భూమిపై యజమానుల కుటుంబంలో వివాదాలు తలెత్తడంతో వ్యవహారం కాస్త సివిల్ కోర్టు వరకు వెళ్లింది. దీంతో ఆ సబ్ డివిజన్‌కు మాత్రమే కోర్టు స్టే ఆర్డర్ ఇచ్చింది. కానీ రెవెన్యూ శాఖ అధికారులు మొత్తం సర్వే నెంబర్‌ను నిషేధిత జాబితాలో చేర్చారు. తాము కొనుగోలు చేసిన భూమికి కోర్టులో కేసుకు ఎలాంటి సంబంధం లేదని బాధితులు తెలిపారు. కాగా కోర్టులో కేసు కూడా పరిష్కారం కాగా ఎలాంటి స్టే కూడా లేదన్నారు. దీంతో సెప్టెంబరులో నిషేధిత జాబితా నుంచి తొలగించమని మీ సేవ ద్వారా దరఖాస్తు చేశామని బాధితులు తెలిపారు. తహసీల్దార్ కూడా జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపించారన్నారు. అదేవిధంగా సీసీఎల్‌ఏ నుంచి కూడా సబ్‌డివిజన్‌లో సమస్యలు లేని భూములను పరిష్కరించాలని 2022 నవంబరు 3న సర్క్యులర్ కూడా ఇచ్చారని తెలిపారు. పట్టా భూములను నిషేధిత జాబితాలో చేర్చటం రెవెన్యూ శాఖ తప్పిదమని.. కానీ రెవెన్యూ అధికారులు చేసిన నిర్వాకానికి తాముశిక్ష అనుభవిస్తున్నామని బాధితులు వాపోయారు. ఆరు నెలలుగా సమస్య పరిష్కారం కోసం నిరీక్షిస్తున్నామని, వెంటనే జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని తమ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని వారు కోరారు. ఇంకా జాప్యం చేసి ఇబ్బందులకు గురి చేస్తే తమకు ఇక ఆత్మహత్యలే శరణ్యమని మల్లికార్జునరావు, మంజునాథరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

# ఎంపీ, ఎమ్మెల్యే వికారాబాద్‌కు చేసింది ఏమీలేదు -బీజేపీ



వికారాబాద్, : చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ వికారాబాద్ ప్రాంతానికి చేసింది ఏమీలేదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సదానందారెడ్డి ఆరోపించారు. మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ఎన్నో హామీలు ఇచ్చి ఏఒక్కటీ అమలు చేయలేదన్నారు. వికారాబాద్ జిల్లా 80శాతం వ్యవసాయం మీద ఆధారపడి ఉందని రెవెన్యూ లేని అస్తవ్యస్తమైన జిల్లాను ఏర్పాటు చేశారని మండిపడ్డారు. 33జిల్లాలో వికారాబాద్ జిల్లాకు జరిగిన నష్టం ఏజిల్లాకు జరగలేదన్నారు. జూరాల నుంచి నీటిని తేవాలని నిర్ణయించి ఆ తరువాత శ్రీశైలానికి వెళ్లి 9ఏళ్లు అవుతున్నా జిల్లాకు చుక్కనీరు తీసుకురాలేకపోయారని తెలిపారు. ఎంపీ రంజిత్‌రెడ్డి నీళ్లు వస్తాయని గాలిమాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు జాతీయ రహదారికి గతంలోనే నిధులు వచ్చాయని, భూ సేకరణ జరుగక వెనక్కి పోయాయని గతంలో చెప్పిన ఎంపీ ఇప్పుడు నిధులు తెచ్చానని చెబుతున్నారన్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తాండూరులో రూర్బన్ పథకం ద్వారా జినుగుర్తి వద్ద స్కిల్ డెవల్‌పమెంట్ భవనం నిర్మించిందని అయినా ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం అందించాల్సిన 40శాతం నిధులు అందించక ఆ పనులు అక్కడే ఆగిపోయాయని తెలిపారు. నాగారం వద్ద చెరువు నిర్మాణ పనులు, యాలాల్ వద్ద శివసాగర్ చెరువు చేపడుతామని చెప్పిన ఇప్పటికీ మాట నిలుపుకోలేక పోయిందన్నారు. గ్రామ పంచాయతీలకు వచ్చిన ట్రాక్టర్లు కూడా కేంద్ర ప్రభుత్వానివేనని గుర్తించాలన్నారు. వికారాబాద్ అనంతగిరి శ్రీ అనంతపద్మనాభ స్వామి దేవాలయ అభివృద్ధికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రూ.100కోట్లు ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నారని, ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ సైతం రాశారని తెలిపారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యేకు ప్రతిపాదనలు మాత్రం ఇవ్వడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం వాత్సల్యా, ఆయూష్మాన్ భారత్ పథకాలను తీసుకొస్తే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు.

# మాయమవుతున్న పోలవరం కుడికాల్వ గట్టు



పోలవరం: పోలవరం కుడికాల్వ గట్టు రోజురోజుకు తరిగిపోతోంది. గోరంత అనుమతి తీసుకుని కొండంతా తవ్వేస్తున్నారు. వందలాది టిప్పర్లతో మట్టిని తరలిం చేస్తున్నారు. పోలవరం కుడికాల్వ మట్టి, అక్రమ తవ్వకందారులకు కాసులు కురిపిస్తోంది. అధికారాన్ని అడ్డుపెట్టుకుని, అడ్డొచ్చిన అధికారులను నయానో, భయానో బతిమాలో, భయ పెట్టో మట్టిని తరలిస్తున్నారు. తరుగుతున్న గట్టుతో భవిష్యత్‌లో జరిగే ప్రమాదాలపై సమీప గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పోలవరం కుడికాల్వ తవ్వకం ప్రారంభం నాటినుంచి మట్టి అక్రమార్కులకు ఆదాయ వనరుగా మారింది. ప్రభుత్వం మారినా, మనుషులు మారారు తప్ప మట్టి తవ్వకాలు ఏ మాత్రం తగ్గలేదు సరికదా మరింత ఎక్కువైంది. దీంతో కుడికాల్వ గట్టు నేడు కుచించు కుపోయింది. ముండూరు, కొప్పులవారిగూడెం, లక్ష్మీపురం, గార్లమడుగు, కవ్వగుంట, వంగూరు, జానంపేట, బి.సింగవరం, అంకన్నగూడెం, కొప్పాక, పెదకడిమి, భోగాపురం మీదుగా దాదాపు 22 కిలోమీటర్ల మేర పోలవరం కుడికాల్వ వెళ్లింది. అన్నిచోట్లా కాల్వ గట్టును చాలావరకు తవ్వేశారు. ప్రతి గ్రామంలోనూ మట్టి అక్రమ తవ్వకందారుల చేతుల్లో గట్టు కరిగిపోయింది. ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకుని కొంతమంది, అనుమతులు ఉన్నాయని చెప్పి మరికొంతమంది అడ్డంగా తవ్వేస్తున్నారు. ఇంకొందరైతే అధికారంలో ఉన్నాం. మాకేంటి అనుమతులు అంటూ అడ్డొచ్చిన వారిపై జులుం చెలా యిస్తూ మట్టిని అమ్మేస్తున్నారు. అనుమ తులు ఉన్నాయని చెప్తున్న కొంతమంది రాత్రి, పగలు తేడా లేకుండా మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. ఈ సమయంలో కొన్ని చోట్ల ప్రతిపక్ష నాయకులు అడ్డుకుంటే ఆ సమయంలో అధికారులు తూతూ మంత్రంగా జరిమానా వేసి, వాహనాలను వదిలేస్తున్నారు. ఇంత జరుగుతున్నా పట్టించుకోవాల్సి అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్‌లో పోలవరం కుడికాల్వ గట్టు ఎక్కడా.. అని ప్రశ్నించుకోవాల్సిన దుస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కొన్నిచోట్ల గట్లు పూర్తిగా మాయమవ్వ డంతో భవిష్యత్‌లో నీటి ప్రవాహ ఉధృతికి గట్టు తెగితే దిగువ ప్రాంతంలోని గ్రామాల పరిస్థితి ఏమిటని ఆందోళన వ్యక్తం చేస్తున్నా రు. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు చర్యలు తీసుకుని మట్టి అక్రమ తవ్వకాలను నియంత్రించాలని కోరుతున్నారు.

# మహిళా రైతులతోనే వ్యవసాయాభివృద్ధి

జహీరాబాద్, : మహిళా రైతులతోనే వ్యవసాయరంగం అభివృద్ధి చెందుతుందని డీడీఎసబోర్డు డైరెక్టర్ డా.రుక్మిణీరావు పేర్కొన్నారు. ప్రపంచ విత్తనదినోత్సవం సందర్భంగా డీడీఎసలో మహిళారైతులు వివిధరకాల విత్తనాలను ప్రదర్శిం చారు. ఇందులో 26 గ్రామాలకు చెందిన రైతులు 50రకాల విత్తనాలను ప్రదర్శనకు తీసుకువచ్చారు. ఎక్కువ రకాల విత్తనాలను తీసుకువచ్చిన బిడెకన్నె, గుంజోటీ గ్రామాల మహిళారైతులు చంద్రమ్మ, నర్సమ్మ తదితర రైతులను సన్మానించి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా డీడీఎసబోర్డు డైరెక్టర్ డా.రుక్మిణీరావు మాట్లా డుతూ.. జహీరాబాద్ ప్రాంతంలో డీడీఎస్ ఆధ్వర్యంలో మహిళా రైతులు 40 ఏళ్లుగా పాతపంటల విత్తనాలను కాపాడుతున్నారన్నారు. ఈ మహిళారైతుల వద్ద సుమారు 50రకాల పైచిలుకు విత్తనాలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం సహాయ సహకారాలను అందిస్తే ఇలాంటివారు ఆర్థికంగా నిలదొక్కుకుంటారన్నారు. జహీరాబాద్ ప్రాంతంలో డీడీఎస్ వివిధరకాల కార్యక్రమాలను చేపట్టి దేశవిదేశాల్లో మహిళారైతులకు అరుదైన గౌరవం దక్కేలా కృషి చేశామన్నారు. విత్తనాలను మార్కెట్‌లో విక్రయించడంకంటే మండల కేంద్రాల్లో, గ్రామాల్లో కమ్యూనిటీ సీడ్‌బ్యాంకులను ఏర్పాటు చేయాలని సూచించారు. విత్తనాలకు సంబంధించి శాస్త్రవేత్తలు చేసే పరిశోధనల్లో మహిళారైతులను భాగస్వా మ్యం చేయాలన్నారు. కార్యక్రమంలో డీడీఎస్ మహిళాసంఘాల రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

గద్వాల : రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి సీడ్ కంపెనీల ప్రతినిధులు, ఆర్గనైజర్లను ఆదేశించారు. సీడ్ పత్తి రైతులు నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశపు హాలు లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కంపెనీలు, ఆర్గనైజర్లు సమన్వయంతో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు ప్రణాళికను సిద్ధం చేసుకొని, సంబంధిత శాఖకు అందించాలని చెప్పా రు. ఏ రైతు ఎన్ని ఎకరాల్లో విత్తనాలు వేస్తారో సమాచారం ఉండాలన్నారు. ఫెయిల్ అయిన సీడ్ వివరాలను ప్రతీ రైతు మొబైల్ ఫోన్‌కు సమాచారం అందించాలని చెప్పారు. ఆర్గనైజర్లు ఒప్పందాలు చేసుకోవాలని, కమిటీ ఏర్పాటు చేసి ఫెయిల్ అయిన విత్తనాలకు సంబంధించి వీడియోగ్రఫీ, ఫొటోలు తీసి రైతులకు ఇవ్వాలని చెప్పా రు. గట్టు, కేటీదొడ్డి మండలాల్లోని పత్తి చేలల్లో పిల్లలతో పని చేయించొద్దని తెలిపారు. సంబంధిత శాఖ తరఫున ఏఈలు సాంకేతిక సహకారం అందిస్తూ రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. కంపెనీలు నాణ్యమైన విత్తనాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని, కాటన్‌సీడ్ ధర పెరిగేలా చూడాలని ఆదేశించారు. సమావేశంలో వ్యవసాయశాఖ అధికారి గోవింద్‌నాయక్ ఉన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను పకడ్బందీగా పాటి స్తూ సకాలంలో ఎన్నికల పనులను పూర్తిచేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అ?ధికారులకు ఆదేశించారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులపై హైదరాబాద్ నుంచి ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి.రవికిరణ్ బుధవారం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాలకు రిటర్నింగ్ అధికారులను నియమించేందుకు ప్రతిపాదనలను ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం, నిర్దేశించిన నమూనాలలో మూడు రోజుల్లో పంపాలన్నారు. జూన్ మాసంలో ఈవీఎం, వీవీప్యాట్లకు ఎఫ్‌ఎల్‌సీ నిర్వహించాలని చెప్పారు. రాజకీయ పార్టీలకు ముందస్తు సమాచారం అందించి వీడియో రికార్డింగ్ నిర్వహిస్తూ ఎఫ్‌ఎల్‌సీ పూర్తి చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులతో మాట్లాడుతూ ప్రతీ శనివారం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించి, ఓటరు జాబితాలో వచ్చే మార్పులు, ఎన్నికల కమిషన్ సూచనలను వివరించాలన్నారు. అలంపూర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 49 మంది తొలగించిన ఓటర్లు ఉన్నం దున మరోసారి పూర్తిస్థాయిలో పరిశీలించాలని చెప్పారు. 18 మంది చనిపోయిన వారు ఉన్నందున డెత్ సర్టిఫికెట్లు తీసుకోవాలని, షిఫ్ట్ అయిన వారి ఇంటికి వెళ్లి పక్కాగా వివరాలు తెలుసుకోవాలని సూచించారు. ఫార్మాట్ తయారుచేసి పంచాయితీ సెక్రటరీలకు, సర్పంచులకు పంపించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో రాములు, సూపరింటెండెంట్ వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మహిళల అరోగ్యంపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. అందుకోసం ఆరోగ్య మహిళా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ చాంబర్‌లో



వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో మూడు ఆరోగ్య మహిళా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మహిళా వైద్యాధికారులున్న క్యాతూరు, మల్దకల్, మానవపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వీటిని ప్రారంభించేందుకు వైద్య ఆరోగ్యశాఖ ఏర్పాట్లను పూర్తి చేసిందని చెప్పారు. ఈ కేంద్రాల్లో ప్రతీ మంగళవారం మహిళలకు ప్రత్యేక ఓపీ నిర్వహిస్తామని తెలిపారు. క్యాన్సర్ స్క్రీనింగ్,ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, డయాగ్నోస్టిక్, సూక్ష్మపోషక లోపాలు, మూత్రనాళిక ఇన్‌ఫెక్షన్లు తదితర వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నామన్నారు. ఈ కేంద్రాలకు మహిళలు వచ్చేలా ఆశ, ఏఎన్‌ఎంలు వారికి అవగాహన కల్పించాలన్నారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ శశికళ, డిప్యూటీ డీఎంహెచ్‌వో సిద్ధప్ప, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిశోర్‌కుమార్, వైద్యులు వృశాలి, స్రవంతి పాల్గొన్నారు.

# ఐటీడీఏ పరిధిలోని వెలుగు శాఖలో ఇష్టారాజ్యం

పార్వతీపురం:ఐటీడీఏ పరిధిలో ఉన్న వెలుగు శాఖలో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడడంతో వారు ఆడింది ఆట.. పాడింది పాటగా మారిందనే వాదనలు లేకపోలేదు. ప్రధానంగా ఆ శాఖలో నిబంధనలకు విరుద్ధంగా నిధుల వినియోగం జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఉన్నతాధికారుల అనుమతితో నిబంధనల ప్రకారమే సొ మ్ము ఖర్చు చేస్తున్నామని సిబ్బంది చెబుతున్నా.. ఆ పరిస్థితి వెలుగు శాఖలో లేనట్లు తెలుస్తోంది. ప్రధానగా ధాన్యం కమీషన్ విషయానికొస్తే.. సెర్ప్ నుం చి వచ్చిన సొమ్మును గిరిజన సమాఖ్య బ్యాంకు ఖాతాలో జమ చేయాల్సి ఉంది. ఒకవేళ అలా కాకుంటే జమ చేయించాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉంది. కానీ ఆ పరిస్థితి లేకపోవడంతో వెలుగుశాఖ ఖాతా ల్లో ఆ సొమ్మును జమ చేసుకుంటూ దానిపై వడ్డీతో పాటు అసలు కూడా ఆ శాఖ కార్యాలయం అవసరాల కోసం వినియోగించుకోవడం సర్వత్రా చర్చనీయాంశమవుతోంది. మొత్తంగా ధాన్యం కొనుగోలు కమీషన్ సొమ్ము సుమారు రూ.40 లక్షలు వెలుగుశాఖ తమ కార్యాలయ అవసరాల కోసం వినియోగించుకున్నట్లు తెలిసింది. సెర్ప్ నిబంధన ప్రకారం రూ.25 వేల ఖర్చు దాటితే వారి శాఖ ఉన్నతాధికారులు అనుమతులును పొందాల్సి ఉంది. కానీ కార్యాలయ మరమ్మతుల కోసం రూ.1,50,000 ఖర్చు



చేసినట్లు సమాచారం. గతంలో పాచిపెంట మండలంతో పాటు గుమ్మల క్ష్మీపురం మండలంలో రెండు రూరల్ రిటైల్ చైన్ దుకాణాలు ఉండేవి. 2022 వరకు లాభాల బాటలో ఉండే దుకాణాలు నేడు మూతప డడానికి కారణాలు ఏమిటి? పెట్టుబడి ఎక్కడికి వెళ్లిందనేది తేల్చాల్సిన అవసరం ఉంది. గతంలో వన్‌స్టాప్ సర్వీసెస్‌లో 34 ల్యాబ్ టాప్‌లు మాయమైనట్టు సమాచారం. ఇవి ఎక్కడ ఉన్నాయో తెలియని పరిస్థితి ఉందని ఆ కార్యాలయ సిబ్బంది గుసగుసలాడుకుంటున్నారు. చింతపండు ప్యాకేజీ మిషన్లతో పాటు ఇతర మిషన్లను అధిక రేట్లు చెల్లించి కొనుగోలు చేసినట్లు ఆరోపణలున్నాయి. అవి ఇప్పుడు నిరుపయోగంగా ఉన్నాయి. వందన్ వికాస్ కేంద్రాల విషయంలో గతంలో అవకతవకలు జరిగాయి. ముందస్తు చెల్లింపులపై ఆరోపణలు రావడంతో అప్పటికప్పుడు దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. ఏదేమైనా వెలుగుశాఖలో ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టిస్తూ చాపకింద నీరులా ఇటువంటివి ఎన్నో కార్యక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఐటీడీఏ పీవో, ఆయా శాఖల సెక్టోరియల్ అధికారులు స్పందించి తగు చర్యలు తీసు కోవాలని జిల్లావాసులు కోరుతున్నారు. యంత్రాల కొనుగోలులో కూడా నిర్లక్ష్యం బయటపడింది. ఎనిమిది నెలల కిందట పసుపు ప్యాకింగ్ మిషన్లు రెండు, చిరుధాన్యాలకు సంబంధించి మరో రెండు యంత్రాలను కొనుగోలు చేశారు. వీటి విలువ రూ.30 లక్షలుకాగా.. సంబంధించి యంత్రాల సరఫరాదారుడికి చెల్లించారు. యంత్రాల వినియోగానికి త్రీఫేస్ విద్యుత్ సరఫరా అవసరం. షెడ్లు సైతం నిర్మించాలి. కానీ అవేవీ చేయకుండా హడావుడిగా యంత్రాలను కొనుగోలు చేశారు. ఇప్పుడు విద్యుత్ సరఫరా లేకపోవడం, షెడ్లు లేకపోవడంతో కార్యాలయం లో నిరూపయోగంగా పడి ఉన్నాయి. అటు యంత్రాలకు ముందస్తు చెల్లింపులపై కూడా ఆరోపణ లు వస్తున్నాయి. యంత్రాలను అమర్చి ట్రయల్ రన్ వేసిన తరువాతే చెల్లింపులు చేయాలి. కానీ ముందస్తు చెల్లింపులు చేయడం అనుమానాలకు తావిస్తోంది. దీనిపై దర్యాప్తు చేస్తే నిజాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## తాత్కాలిక రోడ్డు పనులపై విమర్శలు




బొబ్బిలి: బొబ్బిలి పరిధి గొల్లపల్లి దాడితల్లి సిరిమానో త్సవం వచ్చే నెల 1 నుంచి మూడు రోజుల పాటు నిర్వహిం చనున్నారు. అయితే సిరిమాను ఊరేగింపు కోసం తిరిగే పట్టణ రహదారులన్నీ చాలా అధ్వానంగా తయారయ్యాయి. ప్రతీసారీ మరమ్మతులతో సరిపెట్టడంతో మూణ్ణాళ్ల ముచ్చ టగా తయారవుతున్నాయి. ఇలా మరమ్మతు చేసిన కొద్ది రోజులకే పెద్దపెద్ద గోతులతో దర్శనమిస్తున్నాయి. అమ్మవారి గుడి నుంచి పూల్‌బాగ్ రోడ్డు, కళాశాల రోడ్డు చాలా ప్రమాదకరంగా తయారయా యి. సిరిమాను ఊరేగింపునకు అనువుగా పనులు చేపట్టేలా మున్సిపాలిటీ నిధుల నుంచి సమారు రూ.10 లక్షలు మేర కేటా యించారు.

# తుని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ దాడులు

తుని, : తుని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై 14400 సీఎంవో కాల్ సెంటర్ స్పందనలో ఫిర్యాదుపై ఏసీబీ అధికారులు స్పందించి దాడులు చేశారు. అధికారులు కార్యాలయాన్ని వారి అధీనంలోకి తీసుకున్నారు. అనంతరం కార్యాల యంలోని అన్నిప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దీంతో అక్కడేఉన్న దేవుడి గూటిలో, గది మూలల్లో అక్రమ సొమ్మును గుర్తించారు. కార్యాలయం లోపల ప్రైవేటువ్యక్తులు, దస్తావేజు లేఖర్లు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. రిజిస్ట్రేషన్‌కు అవసరానికి మించి సొ మ్ములు తీసుకొచ్చిన వారిని గుర్తించి విచారించారు. సీఎంవో కాల్ సెంటర్‌కు వచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లుగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమాలు, అవకతవకలు జరి గినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. సీఎంవో సెంటర్‌కు స్పందనలో వచ్చిన ఫిర్యాదు మేరకు తుని సబ్‌రిజిస్ట్రార్ కార్యాల యంపై దాడులు చేశామని ఏసీబీ ఏఎస్పీ సీహెచ్ సౌజన్య తెలిపారు. కార్యాలయానికి వ చ్చిన వెంటనే నలుమూల పరిశీలించగా దేవుడు గూటిలో, గది మూలల్లో అక్రమంగా ఉన్న రూ.41050 సొమ్ము స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇక్కడ ప్రైవేటు వ్యక్తుల, దస్తావేజులేఖరాజ్యమేలుతున్నారని గుర్తించారన్నారు. రిజిస్ట్రేషన్‌కోసం వచ్చినవారు అవసరానికి మిం చి సొమ్ము తీసుకొచ్చారని, దానిపై పూర్తిగా విచారించాల్సి ఉందన్నారు. అవకతవకలు జరిగి నట్టు గుర్తించామని, దాడుల్లో ఏసీబీ సీఐలు వి.పుల్లారావు, వాసుకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు. ఈ ఏడాది జనవరిలో జిల్లాలోని పలు ప్రాంతాల్లో విజిలెన్స్



దాడులు జరిగాయి. అప్పుడు తుని వస్తున్నారని సమాచారం తెలుసుకున్న సబ్‌రిజిస్ట్రార్ సిబ్బంది విధుల సమయం ముగియకుండానే పరుగులు తీశారు. అప్పుడు విజిలెన్స్ అధికారులనుంచి తప్పించుకున్నా ఇప్పుడు 14400 స్పందన ఫిర్యాదుతో ఏసీబీ వలలో చిక్కుకున్నారు. అక్రమంగా కార్యాల యంలో ఉన్న సొమ్ముతో అడ్డంగా బుక్కయ్యారు.‘బ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదురుగా జీఎన్టీ రోడ్డు దస్తా వేజు లేఖరులతో, ఆఫీసులవద్ద జనంతో కళకళలాడింది. ఏసీబీ అధికారుల దాడులు చేస్తు న్నారని తెలిసిన క్షణంలోనే షాపులను మూసివేసి పరుగులు తీశారు. అప్పటికే రిజిస్ట్రేషన్ కోసం డాక్యుమెంట్లు పెట్టిన దస్తావేజులేఖర్లు కార్యాలయంలోనే ఉండడంతో వారిని బయటకు వెళ్లకుండా చేసి రిజిస్ట్రేషన్‌లను ఏసీబీ అధికారులు దగ్గరుండి చేయించారు. కక్షిదారుల వద్ద అవసరానికి మించి సొమ్ములు న్నాయని గుర్తించారుపరిశీలిస్తున్నారు. ఏసీబీ దాడులు సమాచారం తెలిసి రెవెన్యూ కార్యాలయ అధికారులు ఉలిక్కిపడ్డారు.

# అధిక దిగుబడులిచ్చే వంగడాలపై దృష్టి

గరుగుబిల్లి, : అధిక దిగుబడులను అందించే నూతన వంగడాలను రైతులకు అందించే ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిశోధన సంచాలకులు ఎల్.ప్రశాంతి తెలిపారు. పరిశోధనలతో వచ్చే సత్ఫలితాలు రైతుల ఆర్థికాభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయన్నారు. ఉల్లిభద్ర డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన కళాశాల ప్రాంగణంలో ఉన్నత పర్వతశ్రేణి, గిరిజన మండల పరిశోధన, విస్తరణ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చింతపల్లి, సీతంపేట, రస్తాకుంటుబాయి పరిశోధన కేంద్రాల్లో అధిక దిగుబడులు ఇచ్చే నూతన వంగడాలు, తెగుళ్ల నివారణ, సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై పరిశోధనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూపరీక్షలు నిర్వహించి, శాస్త్రవేత్తలు సూచించిన మోతాదులో ఎరువులు వినియోగించాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో సేంద్రియ విధానంలో పండించే పంటలకు విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చడంతో అధిక ఆదాయం వస్తుందని చెప్పారు. చింతపల్లిలో విదేశీ పూల సాగుపై పరిశోధనలు చేస్తున్నట్లు తెలిపారు. వాణిజ్య సరళిలో పండించేందుకు రైతులను ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. విద్యార్థులకు వ్యవసాయ క్షేత్రాలు సందర్శన ఏర్పాటు చేయడంతో పాటు పాఠ్యాంశంగా చేర్చాలన్నారు. చింతపల్లి పరిశోధన కేంద్రం అసోసియేట్ డైరెక్టర్ ఎం.సురేష్‌కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేసేందుకు ప్రత్యేకంగా సర్టిఫికేషన్ కోసం శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. వాతావరణ సూచనలను ప్రత్యేక బులిటెన్ ద్వారా రైతులకు అందిస్తామని వెల్లడించారు.



ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ విస్తరణ సంచాలకులు ఎ.సుబ్బారామిరెడ్డి మాట్లాడుతూ.. కూలీల కొరతను అధిగమించేందుకు యాంత్రీకరణ, నూతన వ్యవసాయ విధానాలను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. సమగ్ర వ్యవసాయ విధానం పాటించడం కోసం ప్రతి జిల్లా కేంద్రంలో ఒక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పరిశోధన కేంద్రాల్లో తయారు చేసిన ప్రచురణలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నైరా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ శ్రీనివాసరావు, పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లాల వ్యవసాయ అధికారులు కె.రాబర్ట్‌పాల్, కె.శ్రీధర్, జిల్లా ఉద్యాన అధికారి కేఎస్ఎన్ రెడ్డి, ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ దీక్షేశ్వరరావు, ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ ప్రసన్నకుమార్, శాస్త్రవేత్తలు , వ్యవసాయ, ఉద్యాన అనుబంధాల శాఖల అధికారులు, రైతులు, ఉత్పత్తి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

# పశ్చిమాన నీటి కష్టాలు, కదలని ప్రాజెక్టులు

ఒంగోలు, : జిల్లా సమీక్షా మండలి (డీఆర్సీ) సమావేశం ఎట్టకేలకు జరగనుంది. గత సమావేశం జరిగి దాదాపు పదకొండు న్నర నెలలు గడ´వగా ఇప్పటికి కీలక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికా రులకు ఆ సమావేశం గుర్తుకొచ్చింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లా ఇన్‌చార్జి మంత్రి పర్యవేక్షణలో ప్రతిరెండు మాసాలకు ఒకసారి డీఆర్సీ జరగాలి. అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాలుగేళ్లలో నలుగురు ఇన్‌చార్జి మంత్రులను నియమించగా అందులో తొలి ఇద్దరు ఒక్క సమావేశం కూడా నిర్వహించకుండానే మారారు. మూడో మంత్రి పి.విశ్వరూప్ రెండున్నరేళ్లలో ఐదుసార్లు నిర్వహించారు. ఇక ప్రస్తుత ఇన్‌చార్జి మంత్రి మేరుగ నాగార్జున ఏడాది క్రితం నియమి తులు కాగా గతేడాది మే 6న ఇక్కడ డీఆర్సీ సమావేశం నిర్వహిం చారు. ఇప్పటికి కనీసం ఐదుసార్లు జరపాల్సి ఉండగా ఇన్‌చార్జి మంత్రి, జిల్లా మంత్రి, అధికార పార్టీ కీలక ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు పట్టించుకున్న పరిస్థితి లేదు. ఈ సమావేశం నిర్వహణలో ఉదాసీనత, జిల్లాలో పాలనా వ్యవహారాలు, పథకాల అమలు, అస్తవ్యస్తంపై ఈనెల 9న ‘డీఆర్సీ నిర్వీర్యం’ శీర్షికన ఆం?ధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంతో బాధ్యులందరిలోనూ కదలిక వచ్చింది. ఈ నేపథ్యంలో మంగళవారం డీఆర్సీ సమావేశం ఏర్పాటు చేశారు. ప్రకాశం భవన్‌లో ఉదయం పదిగంటలకు ఇన్‌చార్జి మంత్రి నాగార్జున అధ్యక్షతన జరిగే సమావేశానికి కీలక అంశాలపై అధికారులు అజెండా సిద్ధం చేశారు. తాగునీరు, వెలిగొండ ప్రాజెక్టు, హౌసింగ్, వ్యవసాయం, విద్య, వైద్యం తదితర అంశాలు అందులో ఉన్నాయి. జిల్లా శాశ్వత అభివృద్ధి, ఉపాధి, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి ఈ నాలుగేళ్ల




వైసీపీ ప్రభుత్వంలో నిర్లక్ష్యమే కనిపిస్తోంది. అధికారం లోకి వచ్చిన ఏడాదిలో నీరిస్తామన్న వెలిగొండ ప్రాజెక్టు ఎండమావిని తలపిస్తోంది. ఈ ఏడాది అక్టోబరుకు మరో ముహూర్తాన్ని ఇటీవల సీఎం జగన్ ప్రకటించారు. ప్రాజెక్టు పూర్తికి ఇంకా రూ.3,600 కోట్లు అవసరం కాగా ఈ ఏడాది బడ్జెట్‌లో కేవలం రూ.101 కోట్లు కేటాయించారు. ఇక యూనివర్సిటీ, ట్రిపుల్ ఐటీ నిర్మాణాలు ప్రారంభం కాలేదు. మార్కాపురం మెడికల్ కాలేజీ పనులు నత్తనడకన సాగుతున్నాయి. నిమ్జ్, పారిశ్రామిక కారిడార్ కదలిక లేకపోగా రైల్వే, రోడ్డు ప్రాజెక్టులు అడుగు ముందుకు, మూడడుగులు వెనక్కి అన్న చందంగా ఉన్నాయి. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామస్థాయిలో నిర్మించ తలపెట్టిన సచివాలయం, ఆర్‌బీకే, హెల్త్ క్లినిక్ ఇతరత్రా ప్రాధాన్యత భవనాలు ముందుకు సాగడం లేదు. ఉపాధి హామీ పథకం గతంతో పోల్చితే వెనుకంజలో ఉంది. గృహ నిర్మాణం ముందుకు సాగడం లేదు. రెండేళ్లలో ఐదు ముహూర్తాలు మార్చారు.

# యూజర్ ఛార్జీల భారం రూ.10 కోట్లు

చిత్తూరు : స్టాంపులు, రిజిస్ట్రేషన్‌శాఖ ద్వారా మరింత ఆదాయాన్ని పిండేందుకు ప్రభుత్వం కొత్త బాదుడు మొదలు పెట్టింది. సామాన్యులపై యూజర్ ఛార్జీలను పెంచుతూ రాత్రికి రాత్రే (జీవోనెం బరు 192) ఉత్తర్వులు జారీ చేసింది. రైతులు, సామాన్యులు ఎక్కువగా పొందే ఎన్‌కంబరెన్సీ సర్టి ఫికెట్(ఈసీ), సర్టిఫైడ్ కాపీ(సీసీ)లపై పెనుభారం మోపింది. నకలు, స్టాంపులు, మార్కెట్ వ్యాల్యూ, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్, సొసైటీ, ఫర్మ్ రిజిస్ట్రేషన్లు, ఇలా అన్ని సేవలపై ఛార్జీలను పదేసి రెట్లు పెంచేసింది. దీంతో జిల్లాలోని సామాన్యులపై ఏటా రూ.10కోట్ల మేరకు అదనపు భారం పడింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై అన్ని వర్గాల్లో విమర్శలు మొదలయ్యాయి. రిజిస్ట్రేషన్ ఛార్జీలను గతంలో పెంచిన ప్రభుత్వం ఇప్పుడు యూజర్ ఛార్జీలను పెంచింది. ఈ మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రజత్‌భార్గవ్ ఉత్తర్వులు జారీ చేశారు. పెంపు వెంటనే అమల్లోకి వచ్చేసిందని పేర్కొన్నారు. ఈ ఉత్తర్వు నకళ్లను బుధవారం జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం అన్ని ఎస్ఆర్‌వోలకు పంపింది. సింగిల్‌విండోల ద్వారా రుణాలు పొందే రైతుపై రూ.50 నుంచి అన్ని రకాల ఛార్జీలపై రూ.1500 వరకు భారం పడిందని ఆరోపిస్తున్నారు. సొసైటీల్లో అప్పులు, తనఖా రిజిస్ట్రేషన్లు, ఇతర లావాదేవీలపై యూజర్ ఛార్జీల పెంపువల్ల తీవ్ర ఇబ్బందులు కలిగే అ వకాశం ఉంది. వీలునామాలు, గిఫ్ట్ డీడ్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లతో పాటు సేల్ డీడ్‌లకు రూ.500 చొప్పున యూజర్ ఛార్జీలు కట్టాలి. మార్కెట్ వ్యాల్యూ సర్టిఫికెట్ గతంలో రూ.10 ఉంటే ఇప్పుడు రూ.50కి పెంచారు. భూములకు ఇచ్చే ఈసీ గతంలో రూ.10, రూ.20 ఉండగా ఇప్పుడు రూ.100కు




పెంచారు. సర్టిఫైడ్ కాపీ ఛార్జీ రూ.20 ఉంటే రూ.100కు పెంచారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ కాపీ బుక్–1, బుక్–3, బుక్–4 కావాలంటే పది పేజీలకు రూ.100 నుంచి రూ.200 ఉంటే దాన్ని అమాంతం రూ.500 పెంచారు. అదనంగా షీట్ కావాలంటే గతంలో రూ.5 ఉండగా ఆ ఛార్జీని రూ.10 చేశారు. రూ.5వేల స్టాంపు పేపర్లకు రూ.10 చెల్లిస్తే దాన్ని ఇప్పుడు రూ.50కి, రూ.5వేలకు పైబడిన స్టాంపు పేపర్లపై రూ.20 ఉండే ఛార్జీని ఇప్పుడు ఐదు రెట్లు అనగా రూ.100కు పెంచారు. ఫర్మ్ రిజిస్ట్రేషన్‌కు, సొసైటీ బైలాకు రూ.50 ఉంటే ఆ ఛార్జీని రూ.100కు పెంచారు. రూ.10వేల నుంచి రూ.లక్ష వరకు ఉండే స్టాంపు పేపర్ ఛార్జీ రూ.500, రూ.లక్షకు పైబడి ఉంటే ఛార్జీని రూ.20 నుంచి రూ.100కు పెంచారు. సర్టిఫికెట్ కాపీ ఆఫ్ బైలా రూ.50 ఉంటే దాన్ని రూ.100 పెంచారు. ఛార్జీలను అనాలోచితంగా పెంచిందని రైతులు, సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. ఈ జీవోను వెనక్కు తీసుకోవాలని డిమాండు చేస్తున్నారు.

# సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో ఏసీబీ తనిఖీలు

తిరుపతి : తిరుపతి రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు.ఈ కార్యాలయంలో అవినీతి జరుగుతోందని, అక్రమంగా ముక్కుపిండి వసూలు చేస్తున్నారని పెద్దఎత్తున ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 14400కి ఫిర్యాదులు అందిన క్రమంలో ఏఎస్పీ దేవప్రసాద్ నేతృత్వంలో డీఎస్పీ జనార్దన నాయుడు, ఐదుగురు సీఐలు, ఇద్దరు ఎస్‌ఐలు, 10 మంది సిబ్బంది మధ్యాహ్నం 3.15 గంటలకు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి చేరుకున్నారు. కార్యాలయం లోంచి ఎవరినీ బయటకు పోనీయ్యకుండా చర్య లు తీసుకున్నారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.



కార్యాలయ తలుపులు మూసేసి తనిఖీలు ప్రారంభించారు. కార్యాలయం లోపలున్న ఇద్దరు వ్యక్తులను ప్రశ్నించి దళారులుగా నిర్ధారించుకున్నారు. వారు ఏ లావాదేవీల నిమిత్తం వచ్చారో తెలుసుకుని ఆ రిజిస్ట్రేషన్లను, లావాదేవీలను పరిశీలించారు. అలాగే జరిగిన మొత్తం రిజిస్ట్రేషన్లు ఎన్ని, వాటికిగాను ఎంతమేరకు నగదు లావాదేవీలు జరిగాయో పరిశీలించారు. అకౌంట్స్ సెక్షన్‌లో అకౌంట్లను, నగదును పరిశీలించి లెక్కతేల్చిన ఏసీబీ అధికారులు జరిగిన లావాదేవీలకంటే 1.53లక్షల రూపాయలు అదనంగా ఉన్నట్టు గుర్తించి సీజ్ చేశారు. పలు రికార్డులతో పాటు ఆన్‌లైన్‌లో కూడా ఏసీబీ అధికారులు పరిశీలించారు. అనుమానం వచ్చిన రిజిస్ట్రేషన్లకు సంబంధించిన దస్త్రాలో చెప్పలేక పోయినట్టు తెలుస్తోంది.పలు రిజిస్ట్రేషన్లను పెండింగ్‌లో ఉంచినట్టు గుర్తించి వాటికి సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకున్నారు.

## ఉపాధ్యాయుల సస్పెన్షన్ సరికాదు: ఫ్యాప్టో

చిత్తూరు : విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ తనిఖీల పేరిట రాష్ట్రమంతా తిరుగుతూ ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం సరికాదని ఫ్యాప్టో నేత హృదయరాజు పేర్కొన్నారు. దీనిపై జిల్లా ఫ్యాప్టో నాయకులు పీసీఆర్ ఉన్నత పాఠశాల స్పాట్ కేంద్రం ముందు చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల్ని భయభ్రాంతుల్ని చేసేలా ప్రవీణ్ ప్రకాష్ వ్యవహరించడాన్ని ఫ్యాప్టో ఖండిస్తోందన్నారు. ప్రభుత్వ లోపాలను ఉపాధ్యాయులపై నెట్టడం సరికాదన్నారు. ఆయన తీరు మార్చుకోకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరసనలో ఫ్యాప్టో నాయకులు మునాఫ్, రమణ, మునీర్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య విధుల్లో పాల్గొనండి



తిరుమల : సులభ్ సంస్థలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు సమ్మెకు వెళ్లడం బాధాకరమని, టీటీడీలో పనిచేస్తున్న అన్ని విభాగాల అధికారులు, రెగ్యులర్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులంతా దీన్ని సమర్థంగా ఎదుర్కోవాలని ఈవో ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. పారిశుద్ధ్య కార్మికులు సమ్మె కొనసాగిస్తున్న నేపథ్యంలో తిరుమలలోని శ్రీవారిసేవా సదన్‌లో జిల్లా అధికార యంత్రాంగం, టీటీడీ విభాగాల అధిపతులు, ఉద్యోగ సంఘాల నాయకులతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ.. సమస్య వస్తే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలే తప్ప ఇలా వ్యవస్థను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు.సులభ్ కార్మికులతో టీటీడీకి నేరుగా ఎలాంటి సంబంధం లేదన్నారు. సంబంధిత ఏజెన్సీ యే వారి సమస్యలను పరిష్కరిం చాలన్నారు. ఉన్నట్టుండి భక్తులకు ఇబ్బంది కలిగేలా వ్యవహరించిన క్రమంలో సంబంధిత ఏజెన్సీపై ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై చట్టపరమైన సలహాలు తీసుకుంటామన్నారు. టీటీడీ 8 వేల మంది రెగ్యులర్, 4 వేల మంది కార్పొరేషన్ ఉద్యోగులు ఉన్నారని, ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు ఎదుర్కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. విభాగాధిపతుల ఆధ్వర్యంలో టీటీడీ ఉద్యోగులందరూ సెక్టార్లవారీగా పారిశుధ్య విధులు నిర్వహించాలని కోరారు. ఆసక్తిగల శ్రీవారి సేవకులను కూడా ఆహ్వానించాలని పీఆర్వోను ఆదేశించారు.

ఇలా 25 రోజుల పాటు పారిశుధ్య విధులు నిర్వహించాలని, సంబంధిత ఏజెన్సీ యే వారి సమ స్యలను పరిష్కరించాలన్నారు. ఉన్నట్టుండి భక్తులకు ఇబ్బంది కలిగేలా వ్యవహరించిన క్రమంలో సంబంధిత ఏజెన్సీపై ఎలాంటి చర్యలు తీసుకో వాలనే ఆ తర్వాత కొత్త ఏజెన్సీకి పారిశుధ్య విధులు అప్పగిస్తామన్నారు. కలెక్టర్ వెంకట్రరమణారెడ్డి మాట్లాడుతూ టీటీడీలో సమ్మెలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తీసుకోవాలనే అంశంపై చట్టప రమైన సలహాలు తీసుకుంటామన్నారు. టీటీడీ 8 వేల మంది రెగ్యులర్, 4 వేల మంది కార్పొరేషన్ ఉద్యోగులు ఉన్నారని, ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు ఎదుర్కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. విభాగా ధిపతుల ఆధ్వర్యంలో టీటీడీ ఈ మూడు రోజుల పాటు తిరు పతి జిల్లాలోని పంచాయతీల నుంచి సిబ్బందిని పారిశుధ్య విధులకు రప్పిస్తున్నట్టు తెలిపారు.ఎస్పీ పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సమ్మె వెనుక కొన్ని శక్తుల కుట్ర ఉందని, వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**